సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

Telangana

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | బుధవారం 24 సెప్టెంబర్ 2025

సంపుటి: 16 | సంచిక: 268

పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.


## 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానం

- 'బేబి', 'బలగం', 'హనుమాన్' చిత్రాలకు పురస్కారాలు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందజేత
- దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం అందుకున్న మోహన్ లాల్



న్యూఢిల్లీ,సెప్టెంబర్23(సాక్ష్యం: భారతీయ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవం మంగళవారం ఢిల్లీలో వైభవంగా జరిగింది. మిగతా 2 లో..

### భారత్-పాక్ యుద్ధాన్ని ఆపింది నేనే..

- పాక్ ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపుదాడులు
- నా జోక్యంతో ఆ యుద్ధాన్ని నిలిపివేశా
- ఐరాస సర్వసభ్య సమావేశంలో ట్రంప్

న్యూఢిల్లీ,సెప్టెంబర్23(సాక్ష్యం: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. 2 లో

### మేమంతా గిరిజనేతరులమే

- మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు
- మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదన
- స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,సెప్టెంబర్23(సాక్ష్యం: ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు 2 లో

### కేటీఆర్‌కు అరుదైన గౌరవం

తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం

హైదరాబాద్,సెప్టెంబర్23(సాక్ష్యం: తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ 2 లో

### వరంగల్‌లో కొత్తగా వెల్‌నెస్ సెంటర్

ఎక్స్ వేదికగా కిషన్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్23(సాక్ష్యం: వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వం సైన్యాధారిత ఉద్యోగులు, పింఛన్ పొందే పౌరులకు మరింత మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడానికి కొత్త సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ వెల్‌నెస్ సెంటర్ ని ఆమోదించింది. ఈ సౌకర్యం ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 2 లో

"ఆదివాసీలు అంటే ఈ దేశం మూలవాసులు. అందుకే ఈనాడు ఆదివాసీల గూడెంలలో, తండాల్లో, మారుమూల ప్రాంతాల్లో అదనంగా 22వేల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సమ్మక్క- సారలమ్మ గద్దెల పునఃనిర్మాణ కార్యక్రమం నా జీవితంలో గొప్ప అవకాశం. గతంలో అభివృద్ధి గురించి నేతలను అడగటమే గగనమైన పరిస్థితి ఉండేది. అభివృద్ధికి నిధులు అడిగితే ఏదో భిక్షం ఇస్తున్నట్లు వ్యవహరించేవారు" -రేవంత్ రెడ్డి, సీఎం

# నిధులు ఎందుకివ్వరు?

- కుంభమేళా చేసుకున్న పుణ్యమేంది?
- మేడారం చేసుకున్న పాపమేంది?
- ఆదివాసీ జాతరకు కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే
- కేంద్రానికి సీఎం రేవంత్ డిమాండ్
- మేడారం సందర్శన..అభివృద్ధి పనులపై సమీక్ష
- జాతర లోగా పనుల పూర్తికి ఆదేశాలు
- గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు
- నిలువెత్తు బంగారం సమర్పించిన రేవంత్ రెడ్డి



ములుగు,సెప్టెంబర్23(సాక్ష్యం: ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు- తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. సమ్మక్క- సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే పాదయాత్ర మొదలు పెట్టా. తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశా. ఆనాడు పాలకులు సమ్మక్క - సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చానని వివరించారు. మిగతా 2 లో..

## స్థానిక సంస్థల సమరానికి
# సర్కార్ సై..!

- ప్రభుత్వం వేగంగా అడుగులు
- నాలుగైదు రోజుల్లో నోటిఫికేషన్?
- కుల సర్వే ఆధారంగా బీసీ రిజర్వేషన్లు!
- తుది జాబితా సిద్ధం చేసిన అధికారులు
- ప్రత్యేక జీఓతో ఎన్నికలకు సన్నాహాలు

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూనే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించిన సర్కార్, అందుకు సంబంధించిన ప్రక్రియను దాదాపు పూర్తి చేసింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో రిజర్వేషన్ల ఖరారును ముమ్మరం చేసిన అధికారులు తుది జాబితాను ప్రభుత్వానికి సీల్డ్ కవర్‌లో అందించనున్నారు. ఈ జాబితాను పరిశీలించిన వెంటనే, నాలుగైదు రోజుల్లోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.



హైదరాబాద్,సెప్టెంబర్23(సాక్ష్యం: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ రిజర్వేషన్లను ఖరారు చేస్తున్నారు. ఇందులో భాగంగా షెడ్యూల్డ్ కులాలకు (ఎస్సీ) 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనుండగా, బీసీలకు మాత్రం ఇటీవల నిర్వహించిన 2024 కుల సర్వే వివరాలను పరిగణనలోకి మిగతా 3 లో..

## రెవెన్యూ మిగులు రాష్ట్రంగా
# తెలంగాణ

- రూ. 5,944కోట్ల మిగులుతో 7వ స్థానం
- 2022-23 ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదిక
- 16 రాష్ట్రాలు రెవెన్యూ మిగులుగా గుర్తింపు
- 12 రాష్ట్రాలలో రెవెన్యూ లోటు ఉన్నట్లు గుర్తింపు



హైదరాబాద్,సెప్టెంబర్23(సాక్ష్యం: దేశంలో రెవెన్యూ మిగులు రాష్ట్రాలు, అలాగే రెవెన్యూ లోటు రాష్ట్రాలపై కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ ఆడిట్ నిర్వహించింది. కాగ్ ఆడిట్ ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెవెన్యూ మిగులు రాష్ట్రాల్లో తెలంగాణ ఉండగా, రెవెన్యూ లోటు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఉంది. మార్చి 2023 నాటికి మిగతా 3 లో..

### పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

హైకోర్టులో సవాల్ చేసిన స్మితా సబర్వాల్
వాదనలు వినకుండా చర్యలకు సిఫారసులా?
కాళేశ్వరం అనుమతులు చట్టపరంగానే జారీ
సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్

హైదరాబాద్, సెప్టెంబర్23(సాక్ష్యం: సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన మిగతా 2 లో..



## రాష్ట్రంలో మరో మూడు
# భారీ కంపెనీలు

రూ.3,745 కోట్ల పెట్టుబడులతో ముందుకు

1,518 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి


క్యాబినెట్ సబ్‌కమిటీ ఆమోదం తెలిపిందన్న భట్టి

హైదరాబాద్,సెప్టెంబర్23(సాక్ష్యం: మరో మూడు భారీ కంపెనీలు తెలంగాణలో రూ.3,745 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయని వీటి ద్వారా 1,518 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆ మూడు కంపెనీల పెట్టుబడులకు క్యాబినెట్ సబ్‌కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. మిగతా 3 లో..

### గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్

విచారణకు స్వీకరించిన సీజే ధర్మాసనం

హైదరాబాద్,సెప్టెంబర్23(సాక్ష్యం: తెలంగాణలో గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను రద్దు చేస్తూ ఇటీవల వెలువడిన తీర్పుపై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలైంది. గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి ఒకరు ఈ అప్పీల్ దాఖలు చేశారు. జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గతంలో ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో మిగతా 2 లో..




## బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం కుట్ర

- సర్వే వివరాలు వెల్లడించండి
- కులగణన సర్వే బయటపెట్టకుండానే ఎలా సాధ్యం
- మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపణ

హైదరాబాద్,సెప్టెంబర్23(సాక్ష్యం: కులగణన సర్వే వివరాలు బయటపెట్టకుండా తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసే కుట్ర పన్నుతుందని మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలోని కుల గణన సర్వే పూర్తి వివరాలు బయటపెట్టడం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు అనుకూలంగా ఉన్న చోట రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని మిగతా 3 లో..



### మావోయిస్టుల్లో విభేదాలు..

- మల్లోజుల వేణుగోపాల్ పై ఆరోపణలు
- మావోయిస్టు కేంద్ర కమిటీ కీలక చర్యలు
- ఆయుధాలు అప్పగించాలని హెచ్చరిక..!!
- తెలంగాణ అధికార ప్రతినిధి జగన్ లేఖ



హైదరాబాద్,సెప్టెంబర్23(సాక్ష్యం: తెలంగాణ మావోయిస్టు పార్టీ సీనియర్ నేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి ఇటీవల పార్టీ మార్గదర్శకతకు విరుద్ధంగా ప్రకటించిన ప్రకటన తర్వాత కేంద్ర కమిటీ చర్యలు తీసుకుంది. భూపతి తన లేఖలో మావోయిస్టు సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా మిగతా 3 లో..

సాక్ష్యం



# సంపాదకీయం

## భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయడమే ట్రంప్ లక్ష్యం !

ట్రంప్ టారిఫ్‌లు, వీసా ఫీజులు అంతా కూడా కేవలం భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే. భారత్ ఆర్థిక మూలాలలను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అమెరికాకు మోకరిల్లాలే తప్ప కాలర్ ఎగరేసుకుని తిరగరాదన్న ఆధిపత్య ధోరణి ట్రంప్‌లో కనిపిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి అన్నది ఒక సాకు మాత్రమే. భారత్ ఆర్థిక శక్తిగా ఎదగడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఓట్ల కోసం భారత్‌ను,ఎన్నారైల కాళ్లావేళ్లా పడి,మోడీతో చెలిమిని నటించిన ట్రంప్ గెలిచాక గేర్ మార్చడం వెనక సొంత ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. భారత్ ఆర్థికంగా ఎదిగితే తమకు పోటీదారు అవుతుందన్న బెంగ ప్రధానంగా ఉంది. దీనికితోడు సైనికంగా స్వయం సమృద్ధిని సాధించడానికి కూడా ట్రంప్ తట్టుకోలేక పోతున్నాడు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ తరవాత ఆయనలో అసహనం పెరిగింది.భారత్ సైనిక సత్తాచాటడం స్వదేశీ ఆయుధాలతోనే పాక్ పీచమణిచింది. పాక్‌లో స్థావరం ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న అమెరికాకు ఇది గిట్టడం లేదు. పాక్‌కు తాము సరఫరా చేసిన ఆయుధాలు కూడా పనిచేయకపోవడం అవమానంగా భావిస్తోంది. ఈక్రమంలోనే పాక్ ఆర్మీ చీఫ్‌ను పిలిచి ట్రంప్ మరీ చంకన కూర్చోబెట్టుకున్నారు. పాక్‌తో వాణిజ్యం మొదలు పెట్టారు. పాక్ ఆయిల్ అమ్మకం దారుగా ఎదుగుతుందని, భారత్ కూడా కొనాల్సి వస్తుందని బెదరించారు. ఇలా చేస్తూనే 50శాతం సుంకాలను ఎకాఎకిన పెంచేశారు. అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులను కొనేలా ఒత్తిడి తెస్తున్నారు. మొత్తంగా భారత్ మార్కెట్‌ను దెబ్బతీసే కుట్ర కూడా ఇందులో దాగివుంది. ఇదే క్రమంలో వీసా పిడుగులు కురిపించారు. ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేశారు. ఓ రకంగా ఇదో బెదరింపు చర్యగా చూడాలి. 70శాతం పైగా హెచ్–1 వీసాదారులు భారతీయులు. అందుకే దీని ఫీజును అమాంతంగా లక్ష డాలర్లు చేశారు. తొలిరోజు ప్రకటన చేసే సమయంలో అక్కడి కామర్స్ మినిస్టర్ ఇది ఏడాదికోమారు ఉంటుందని, వెంటనే అమల్లోకి వస్తుందని ప్రకటించారు. దీంతో అమెరికాలో ఉన్న భారతీయ వీసాదారులు భయపడ్డారు. తరవాత ప్రెస్ సెక్రటరీ విడుదల చేసిన నోట్‌లో పూర్తి భిన్నంగా ఉంది. లక్ష డాలర్ల ఫీజు కొత్త వారికేనని, పాతవారికి, రెన్యువల్ చేసుకునే వారికి లేదని,ఇది వచ్చే యేడు నుంచి అమల్లోకి వస్తుందని వివరణ ఇచ్చారు.మొత్తంగా ఇదంతా భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే అని తేలింది. ఈ క్రమంలో భారత్ కూడా అప్రమత్తంగా ఉండాలి. దేశీయంగా మన టెక్నాలజీకి పదను పెట్టాలి. మన దగ్గరే ఉద్యోగావకాశాలు పెంచాలి. ఓ రకంగా చెప్పాలంటే ట్రంప్‌తో పాటు, పాక్ కూడా మోడీ తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకిస్తున్నాయి. అందుకే పాక్ అమెరికాకు మరింత దగ్గరకావడానికి అవకాశం వచ్చింది. ఒసామాబిన్ లాడెన్ ఉగ్రచర్యలను ట్రంప్ మరచిపోయారు. పాక్‌ను దువ్వి పాలు పోస్తున్నారు. దీనికి అమెరికా మూల్యం చెల్లించుకోక తప్పదు. పాక్ కూడా అమెరికా అండతో భారత్‌పై మరింత కాలుదువ్వే అవకాశాలు ఉన్నాయి. ఉగ్రచర్యలను ప్రేరేపించవచ్చు. ఎందుకంటే మోడీ ఉన్నంత కాలం తమదేశం స్వేచ్ఛగా ఉంటుందన్న నమ్మకం కోల్పోయింది. గతంతో పోలిస్తే మోడీ పాక్ పట్ల కఠినంగానే ఉంటున్నారు. అణుబెదిరింపులను పూచికపుల్లతో తీసేసారు. ప్రతిగా ఘాటుగా సమాధానం ఇస్తున్నారు.మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంనుంచి దిగిపోవాలని పాక్ చూస్తోంది. అందుకు ఇప్పుడు పాకిస్తాన్‌తో సంబంధాలు మోడీకి ముందు, మోడీకి తర్వాత అన్నట్లుగా మారాయి. గతంలో పాకిస్తాన్ ఎన్ని ఉగ్రవాద దాడులు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలు కానీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం కానీ దౌత్య సంబంధాలను పూర్తిస్థాయిలో తగ్గించుకునే ప్రయత్నం చేయలేదు. పాకిస్తాన్ పట్ల విదేశాంగ విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. పాకిస్తాన్‌లో పౌర ప్రభుత్వం ఉన్నా, సైనిక ప్రభుత్వం ఉన్నా దౌత్య సంబంధాలు బాగానే ఉన్నాయి. కొన్ని సార్లు బ్యాక్–ఛానెల్ దౌత్యం ద్వారా రెండు దేశాలు సంబంధాలు నెరిపాయి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, స్వయంగా అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంట్లో శుభకార్యం ఉంటే లాహోర్ వెళ్లాడు. పాక్‌కి స్నేహ హస్తం చాచారు. కానీ, యథావిధిగా పాకిస్తాన్ తన బుద్ధి చూపిస్తూ వచ్చింది. పఠాన్ కోట్, ఉరీ, పుల్వామా, పహల్గామ్ ఇలా ఉగ్రవాద దాడులకు పాల్పడుతూనే ఉంది.ఇన్నాళ్లు పాకిస్తాన్‌కు ఓ ధీమా ఉండేది. భారత్‌పై దాడి చేస్తే, పాకిస్తాన్‌ను నిందిం చడం, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోరనే ధీమాతో ఉండేది. కానీ, మొదటిసారిగా ఉరీ దాడి తర్వాత, భారత సైన్యం పీఓకేలోకి వెళ్లి సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ స్ట్రయిక్స్ చేసింది. తాజాగా, పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం ఎయిర్ బేసులతో పాటు–, పాకిస్తాన్ లోపల ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఇలా భారత్ ప్రతీకారం తీర్చు కోవడం అనేది, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జరుగుతుండటంతో పాకిస్తాన్, ప్రస్తుత ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్, రాహుల్ గాంధీలను పాక్ నాయకులు, ఆ దేశ సెలబ్రిటీలు ప్రశంసించడం చూస్తుంటే, అప్పటి యూపీఏ హయాంలోనే మా పరిస్థితి బాగుండేది అని భావిస్తున్నట్లు–కనిపిస్తోంది. అంతేగాకుండా మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు పాక్ పాలకు తీరును బట్టి అర్థం అవుతోంది. పాకిస్తాన్‌తో 1965, 1971, 1999 కార్గిల్ వార్ సమయాల్లో కూడా మన దేశం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను ఎప్పుడూ పూర్తిగా తెంచుకోలేదు. పాక్‌కి ఆధారమైన సిందూ నది ఒప్పందంను ఎప్పుడూ నిలుపుదల చేయలేదు. కానీ మోడీ వచ్చిన తర్వాత దాయాదికి క్లియర్ మెసేజ్ ఇచ్చారు. రక్తం, నీరు కలిసి ప్రవహించవని చెప్పి, సిందూ ఒప్పందాన్ని నిలిపేశారు. దీంతో ఒక్కసారిగా పాకిస్తాన్ లో హాహాకారాలు మొదలయ్యాయి. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగే ప్రసక్తే లేని స్పష్టం చేశారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి సాగవని చెప్పారు. అలాగే మనదేశంలో కూడా మోడీ రాకతో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, పాక్ కవ్వింపులను ధీటుగా ఎదుర్కొనేం దుకు ఎలాంటి అనుమతులు అక్కర లేకుండా వెంటనే నిర్ణయం తీసుకునే వెసులుబాటు సైన్యానికి కల్పించారు. గతంలో సరిహద్దుల వెంబడి పాక్ సైన్యం కాల్పులు జరపడం, మన సైనికుల్ని అపహరించి తలలు నరికిన సందర్భాలు ఉన్నాయి. కానీ మోడీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పాక్ యాక్షన్‌కు అంతకన్నా సీరియస్ రియాక్షన్ ఉంటుందని తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. దీంతో సైన్యం కూడా పాక్‌ని ఎప్పటికప్పుడు దెబ్బ తీస్తుంది. ఇన్నాళ్లు, పాకిస్తాన్ తన అణ్వాయుధాలను చూపిస్తూ బ్లాక్‌మెయిల్ చేసేది, ఆపరేషన్ సిందూర్‌తో ఇక ఈ బ్లాక్‌మెయిల్‌ని సహించేది లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ అణ్వాయుధాలు నిల్వ చేస్తారనే ప్రచారం ఉన్న కిరాణా హిల్స్ సమీపంలో భారత్ దాడులు చేసి గట్టి సందేశం ఇచ్చింది. ప్రధాని మోడీ కూడా ఇక పాక్ అణ్వాయుధ బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ముంబై ఉగ్రదాడుల సమయంలో భారత్ వైఖరి, కాంగ్రెస్ ప్రతిస్పందనతో పోలిస్తే మోడీ వచ్చాక కాస్త మార్పు వచ్చిందని దేశ ప్రజలే చెబుతున్నారు. అందుకే పాకిస్తాన్ ప్రజలు, అక్కడి నేతలు మోడీ ఎన్నికల్లో ఓడిపోవాలని కోరుకుంటున్నారు. మోడీ ఓడిపోవాలని పాక్ కోరుకుంటున్నట్లు పాక్ మాజీ మంత్రి ఫవాద్ చౌదరి అన్నారు. మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో, సిట్టింగ్ ఎంపీలు పదే పదే మోడీని విమర్శిస్తూ వస్తున్నారు. అమెరికా తోడు వచ్చింది కనుక ఇక తమకు తిరుగులేదని భావిస్తోంది. తాజాగా ట్రంప్ తీసుకుంటున్న చర్యలు కూడా ఓ రకంగా పాక్‌కు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలుగానే చూడాలి.

## మేమంతా గిరిజనేతరులమే

మొదటిపేజీ తరువాయి..

స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించడంపై ఆయా గ్రామాల గిరిజనేతరులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని



1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. మేమంతా గిరిజనేతరులమే.. మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు అంటూ మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజలు వాదించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం ఇచ్చింది. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరఫు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## వరంగల్‌లో కొత్తగా వెల్‌నెస్ సెంటర్

మొదటిపేజీ తరువాయి..

పింఛనర్లకు ఉపయోగపడనుంది. అయితే, సీజీఎచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్‌లో ప్రాథమిక క్షఉ చికిత్సలు సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉంటాయి. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ కార్యక్రమం ప్రారంభించడం, ఉద్యోగుల సంక్షేమం, సామూహిక ఆరోగ్య పరిరక్షణపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను మళ్ళీ ప్రస్తావిస్తుంది. ఇది 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' దార్శనికతకు సాక్ష్యంగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వరంగల్‌లో కొత్త వెల్‌నెస్ సెంటర్ ఆమోదం పొందిన విషయాన్ని ఎక్స్ లో పోస్ట్ చేశారు కిషన్ రెడ్డి. ఈ కొత్త సౌకర్యం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లు, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుండటం, ప్రాంతీయ ఆరోగ్య రంగానికి కీలక చొరవగా ఉంటుంది.

## పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

మొదటిపేజీ తరువాయి..

నివేదికను హైకోర్టులో ఆమె సవాల్ చేశారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరినట్లు– సమాచారం. ప్రస్తుతం ఈ పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉండగా.. పరిశీలన పూర్తయి లిస్ట్ అయిన తర్వాత విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషి హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు ఇటీ–వల ఊరట లభించింది. కమిషన్ నివేదిక సిఫారసుల ఆధారంగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు, ఈ నివేదికను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్‌తోపాటు– అక్టోబరు 7కి హైకోర్టు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా స్మితా సభర్వాల్ సైతం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

"కాళేశ్వరం నిర్మాణాలపై రివ్యూ చేసిన కమిషన్, నా సందర్శనలు, ఫోటోలు, జిల్లా ఫీడ్‌బ్యాక్‌లను రిపోర్టులో పొందుపరిచింది. కానీ, నాకు 8బీ మరియు 8సీ నోటీసులు ఇవ్వకుండా చర్యలు సిఫార్సు చేయడం చట్టవిరుద్ధం" అని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్ మంగళవారం దాఖలైంది. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ హయాంలో నిర్మించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రాజెక్టులో అక్రమాలు, లోపాలు ఉన్నాయని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్ ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ రిపోర్టును అగస్టు 2025లో అసెంబ్లీలో టేబుల్ చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో స్పెషల్ సెక్రటరీగా తొమ్మిదేళ్లు పనిచేసిన స్మితా, కాళేశ్వరం పై అడ్మినిస్ట్రేటివ్ అనుమతులు జారీలో కీలక పాత్ర పోషించారని కమిషన్ తెలిపింది.

# నిధులు ఎందుకివ్వరు?

మొదటిపేజీ తరువాయి..

100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించాం. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మేడారం ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తెలుసుకున్నారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి వనదేవతలను సందర్శిస్తున్నా. ప్రకృతి



వైపరీత్యాలనూ తట్టు–కునేలా శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు, డిజైన్‌లను అధికారులు పూజారులకు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం, వారి ఏకాభిప్రాయం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు– స్పష్టం చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి సంప్రదాయాలు, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.. వారి సంప్రదాయంలో ఏమాత్రం మార్పు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిని డబ్బులతో కాకుండా భక్తితో చూడాలని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా పనులు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంకా ఆలయ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు– చేయాలని కూడా సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్ని–కై–నప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటున్నానని అమ్మవార్ల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తి అని కొనియాడారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ సంక్షేమ పథకం అయినా ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని అన్నారు. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం మా జీవితంలో గొప్ప ఘట్టం. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధం. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు, పూజారులు, సంప్రదాయ కుటుంబాలందరినీ భాగస్వాములను చేస్తున్నాం అని స్పష్టం చేశారు. మహాజాతరకు ముందే పనులు పూర్తిచేసేలా అధికారులు పగలు, రాత్రి పనిచేయాలని ఆదేశించారు. భక్తితో, సమ్మక్క మాలధారణ చేసినట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అదే సమయంలో, కేంద్రంపై విరుచుకుపడిన సీఎం రేవంత్ రెడ్డి, కుంభమేళాకు వేలకోట్లు– ఇస్తున్న కేంద్రం, ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు నిధులు ఎందుకు ఇవ్వడంలేదు? జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. మహాజాతర సమయంలో తిరిగి వచ్చి, ఈ జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని భక్తులకు హామీ ఇచ్చారు.చివరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ పూజారులను సత్కరించారు. అలాగే ఆయన నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి సమర్పించారు.

## గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్

మొదటిపేజీ తరువాయి..

సదరు అభ్యర్థి అప్పీల్‌ను సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది. టీజీపీఎస్సీ కూడా అప్పీల్ దాఖలు చేశారని న్యాయవాది పేర్కొనగా.. ఈ రెండు పిటిషన్లు కలిపి బుధవారం విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. గ్రూప్–1 మెయిన్ పత్రాల పునర్ మూల్యాంకనం చేయాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. టీ–జీపీఎస్సీ విడుదల చేసిన ర్యాంకుల లిస్టు రద్దు చేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు.. ఎనిమిది నెలల్లో మెయిన్స్ పత్రాల పునర్‌మూల్యాంకనం చేయాలని టీ–జీపీఎస్సీని ఆదేశించిన విషయం తెలిసిందే. ఒకవేళ ఎనిమిది నెలల్లో పక్రియ పూర్తి చేయపోతే మెయిన్స్ మళ్లీ నిర్వహించాలని ఆదేశించారు. దీనిపై గ్రూప్–1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది.



## భారత్-పాక్ యుద్ధాన్ని ఆపింది నేనే..

మొదటిపేజీ తరువాయి..

ఐక్యరాజ్యసమితి (యూఎన్) సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ, భారత్,పాకిస్తాన్ యుద్ధాన్ని తానే ఆపానని పునరుద్ఘాటించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు జరపగా, రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొన్న విషయం తెలిసిందే. ఆ సమయంలో యుద్ధం మొదలయ్యే అవకాశం ఉన్నప్పటికీ, తన జోక్యంతో ఆ యుద్ధాన్ని నిలిపివేశానని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ ఇదే విషయాన్ని గతంలో పలుమార్లు చెప్పినప్పటికీ, తాజాగా యూఎన్ వేదికపైనే మరోసారి స్పష్టం చేశారు. భారత్%–%పాక్ యుద్ధమే కాకుండా, ఇజ్రాయెల్%–%ఇరాన్, కాంబోడియా%–%థాయ్‌లాండ్, కొసోవో%–%సెర్బియా, కాంగో%–%రువాండా, ఈజిప్ట్%–%ఇథియోపియా, ఆర్మేనియా%–%అజర్‌బైజాన్ మధ్య



జరిగిన ఘర్షణలను కూడా తానే ఆపానని ట్రంప్ చెప్పారు. కేవలం ఏడు నెలల్లో ఏడు యుద్ధాలను ఆపిన నాయకుడిగా తనను తాను పేర్కొంటూ, ఇది తనకు గౌరవ కరమైన విషయమని వ్యాఖ్యానించారు. యుద్ధాలు ఆగేలా చేయడంలో ఐక్యరాజ్యసమితి ఎలాంటి సహకారం అందించలేదని, తమవంతు చర్య తీసుకోకపోవడం బాధాకరమని ట్రంప్ విమర్శించారు. ఆయా దేశాధినేతలతో నేరుగా చర్చించి తానే మధ్యవర్తిత్వం చేశానని తెలిపారు. ఈ సందర్భంగా భారత్‌పైన మరోసారి విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా భారత్, చైనా రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని ట్రంప్ తప్పుబట్టారు. రష్యా ఇంధనాన్ని కొనుగోలు చేయడం వల్ల ఉక్రెయిన్‌పై యుద్ధానికి సహకరిస్తున్నారని ఆయన ఆరోపించారు. నాటో దేశాలు కూడా రష్యాపై తగిన ఆంక్షలు విధించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఆర్థిక విషయాలపై మాట్లాడుతూ.. అమెరికా ప్రస్తుతం స్వర్ణయుగంలో ఉందని ట్రంప్ అన్నారు. వ్యాపారం చేసుకోవడానికి అమెరికా ప్రపంచంలోనే ఉత్తమ దేశమని, అమెరికా సరిహద్దులు, ఆర్థిక వ్యవస్థ, సైనిక శక్తి మరింత బలపడుతున్నాయని చెప్పారు. సుంకాలు, ఆంక్షలు సరైన విధంగా ఉపయోగిస్తే రక్తపాతం త్వరగా ఆగిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. యూరప్ దేశాలు కూడా అమెరికాతో కలిసి పనిచేస్తే యుద్ధాలు నిమంత్రించవచ్చని సూచించారు.అంతేకాకుండా, ఐక్యరాజ్యసమితి తన సామర్థ్యాన్ని వృథా చేసుకుంటోందని, అవసరమైన సమయంలో ఎలాంటి సహకారం అందించడం లేదని మరోసారి విమర్శించారు. పాలస్తీనా రాష్ట్ర హోదాకు సంబంధించిన ప్రతిపాదనను తిరస్కరించిన ట్రంప్, గాజా యుద్ధం వెంటనే ఆగాలని కోరారు. బందీలను ఆలస్యం లేకుండా విడుదల చేయాలని కూడా సూచించారు.ప్రసంగం మధ్యలో టెలిప్రాంప్టర్ పనిచేయకపోవడంతో ఒకింత గందరగోళం ఏర్పడినా, తాను ఆ సాంకేతిక సమస్యలతో సంబంధం లేకుండా మాట్లాడగలనని ట్రంప్ చమత్కరించారు. తాను యుద్ధాలను ఆపిన నాయకుడిగా గుర్తింపు పొందడం గౌరవంగా భావిస్తున్నానని ఆయన వ్యాఖ్యలు మరొక సారి చర్చనీయాంశంగా మారింది.

## కేటీఆర్‌కు అరుదైన గౌరవం

మొదటిపేజీ తరువాయి..

హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ– మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ కూడా గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ– ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో (÷ఖఈ÷ూఉ)లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీ–ఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో –టె–క్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి, ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించినందుకు టచ్–ఎ–లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. హెల్త్‌ఫెస్ట్ 2025లో ఆయన భాగస్వామ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



# స్థానిక సంస్థల సమరానికి సర్కార్ సై..!

మొదటిపేజీ తరువాయి..

తీసుకుంటున్నారు. గ్రామాల్లో వార్డు సభ్యులు, సర్పంచ్ మొదలుకొని జడ్పీ ఛైర్‌పర్సన్ వరకు మొత్తం ఆరు స్థాయిల్లో కమిషన్ సిఫార్సులు చేసింది. ఆయా ప్రాంతాల్లోని బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లను కేటాయించనున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో ఆమోదించిన బిల్లుపై కేంద్రం నుంచి ఇంకా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. ఈ నేపథ్యంలో, హైకోర్టు విధించిన సెప్టెంబర్ 30 గడువు సమీపిస్తుండటంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది. రిజర్వేషన్లపై ప్రత్యేకంగా ఒక ప్రభుత్వ ఉత్తర్వు (జీఓ) జారీ చేసి, ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని భావిస్తోంది. ఈ ప్రక్రియకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున, గడువు పొడిగించాలని హైకోర్టును కోరే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కీలక పరిణామాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే ఒక ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారని సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామపంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీలు, 565 ఎంపీపీలు, 565 జడ్పీటీసీలు, 31 జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ సోమవారం రాత్రి వరకు ముమ్మరంగా సాగింది. వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు, సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవోలు, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా కలెక్టర్లు, జడ్పీ ఛైర్మన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్లు ఖరారు చేసి ప్రభుత్వానికి నివేదించనున్నారు.

# రెవెన్యూ మిగులు రాష్ట్రంగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

దేశంలోని 28 రాష్ట్రాలలో 16 రాష్ట్రాలు రెవెన్యూ మిగులులో ఉండగా, మిగిలిన 12 రాష్ట్రాలు మాత్రం రెవెన్యూ లోటులో ఉన్నాయని కాగ్ ప్రకటించింది. రెవెన్యూ మిగులు ఉన్న 16 రాష్ట్రాల్లో ఉత్తర్‌ప్రదేశ్ రూ. 37,263 కోట్లతో అగ్ర స్థానంలో నిలిచింది. గుజరాత్, ఒడిశా తదితర



రాష్ట్రాలు తరువాత స్థానాల్లో ఉన్నాయి. అంటే 16 రాష్ట్రాల్లో మాత్రమే వ్యయానికి మించిన ఆదాయం సమకూరింది. యూపీ తొలి స్థానంలో ఉండగా, గుజరాత్ రూ. 19,865 కోట్లు, ఒడిశా రూ. 19,456 కోట్లు, ఝార[illegible]ండ్ రూ. 13,564 కోట్లు, కర్ణాటక రూ. 13,494 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 5లో నిలిచాయి. ఛత్తీస్‌గఢ్ రూ. 8,592 కోట్లుతో 6వ స్థానం, తెలంగాణ రూ. 5,944 కోట్ల రెవెన్యూ మిగులుతో 7వ స్థానంలో నిలిచింది. ఉత్తరాఖండ్ రూ. 5,310 కోట్లు, మధ్యప్రదేశ్ రూ. 4,091 కోట్లు, గోవా రూ. 2,399 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 10లో ఉన్నాయి. ఇదే సమయంలో 12 రాష్ట్రాలలో రెవెన్యూ లోటు ఉందని కాగ్ పేర్కొంది. ఆ రెవెన్యూ లోటు మొత్తం రూ. 2,22,648 కోట్లుగా ఉంది. ఈ రాష్ట్రాల్లో ఆదాయం కంటే వ్యయం ఎక్కువగా ఉంది. 2022-23లో రాష్ట్రాల రెవెన్యూ లోటును భర్తీ చేసేందుకు 14వ ఆర్థిక సంఘం రూ. 86,201 కోట్లు విడుదల చేసింది. ఇది మొత్తం లోటులో 39 శాతంగా ఉంది. బిహార్, కేరళ, మేఘాలయ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో తమ రెవెన్యూ వ్యయంపై 90 నుండి 100 శాతం వరకు రాబడి అందుకున్నాయి. 2022-23లో రెవెన్యూ లోటు గ్రాంట్లు, ఆర్థిక సంఘం రాష్ట్రాలకు ఇచ్చే మొత్తం గ్రాంట్లలో 50 శాతంగా ఉన్నాయి. రాజస్థాన్, అస్సాం, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో రెవెన్యూ ఆదాయం 80 నుండి 90 శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్, పంజాబ్ లలో రెవెన్యూ ఆదాయం 75 నుంచి 80 శాతం వరకు ఉంది. అత్యధికంగా రెవెన్యూ లోటు పశ్చిమ బెంగాల్ (15.76 శాతం) కలిగి ఉంది, తరువాత స్థానాల్లో కేరళ 15.28 శాతం, ఆంధ్రప్రదేశ్ 12.24 శాతం, హిమాచల్‌ప్రదేశ్ 10.88 శాతం వంటి రాష్ట్రాలు ఉన్నాయి. 10 రాష్ట్రాలు ఆర్థిక సంఘం మొత్తం గ్రాంట్లలో 94 శాతం పొందాయి. ఆరోగ్య, పంచాయతీ రాజ్, పట్టణ సంస్థలు, విపత్తు ప్రతిస్పందన నిధి వంటి విభాగాలకు రెవెన్యూ లోటు గ్రాంటు నుండి మంజూరు చేసిన మొత్తం రూ. 1,72,849 కోట్లు. 50 శాతం రెవెన్యూ గ్రాంట్ ఉండగా, అధికంగా పంచాయతీ రాజ్ శాఖకు 26 శాతం, పట్టణ స్థానిక సంస్థలకు 11 శాతం, విపత్తు నిధికి 10 శాతం గ్రాంటును కేంద్ర ప్రభుత్వం అందించింది. అయితే ఇవి ఏపీ, తెలంగాణలో గత పాలకుల పనితనానికి సంబంధించిన రెవెన్యూ వివరాలు అని తెలిసిందే.

# రాష్ట్రంలో మరో మూడు భారీ కంపెనీలు

మొదటిపేజీ తరువాయి..

పరిశ్రమల ప్రోత్సాహక క్యాబినెట్ సబ్‌కమిటీ సమావేశం మంగళవారం సచివాలయంలో జరిగింది. కమిటీ సభ్యులైన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహేశ్వరంలో కొత్త యూనిట్‌ను ఏర్పాటు చేయనున్న జేఎసడబ్ల్యూ యూఏవీ లిమిటెడ్‌కు, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్, బుషింగ్స్ ప్లాంటును ఏర్పాటు చేయనున్న తోషిబా ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంకు, హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ కంపెనీ యూనిట్ ఏర్పాటుకు మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపిందని వివరించారు. భారీగా పెట్టుబడులు పెడుతూ యువత, పండ్ల సాగు రైతులను ప్రోత్సాహించేలా బహుళ జాతి కంపెనీలు రాష్ట్రానికి తరలి వస్తున్నాయన్నారు. హిందుస్థాన్ కోకాకోలా యూనిట్ ద్వారా రూ. 2,398 కోట్ల పెట్టుబడులు, 600 మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. రూ. 785 కోట్ల పెట్టుబడితో వస్తున్న జేఎసడబ్ల్యూ కంపెనీ ద్వారా 364 మందికి ఉపాధి లభిస్తుందని, రూ. 562 కోట్ల పెట్టుబడితో వస్తున్న తోషిబా కంపెనీ ద్వారా 554 మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. దావోస్‌తో పాటు వివిధ దేశాల నుంచి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబర్చిన వివిధ కంపెనీల తాజా పరిస్థితి, జరిగిన ఎంవోయూలు, విధి విధానాలను క్యాబినెట్ సబ్‌కమిటీ సమీక్షించింది.



## మావోయిస్టుల్లో విభేదాలు..

మొదటిపేజీ తరువాయి..

విరమించేందుకు సిద్ధమని, ఆయుధాలను వదిలేస్తామని తెలిపినప్పటికి, కేంద్ర కమిటీ దీనిని పార్టీ నిర్ణయం కాదని, తప్పుడు ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేసింది. భూపతి వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని ఆదేశిస్తూ, లేనట్లయితే వాటిని పీపుల్స్ గొరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించింది. భూపతి తన ప్రకటనలో కాల్పుల విరమణ, శాంతి చర్చలకు మద్దతు చూపినట్లు చెప్పినప్పటికీ, కేంద్ర కమిటీ మాత్రం దీన్ని తప్పుగా ప్రచార పరుస్తున్నట్లు పేర్కొంది. భూపతి, మల్లోజుల కోటేశ్వరరావు ఎలియాస్ కిషన్‌జీకి తమ్ముడు కావడం, ఆయన వ్యక్తిగత అభిప్రాయాలను పెద్దపీటలో ఉంచడం, పార్టీ ఏకత్వానికి మినహాయింపు కలిగిస్తున్నట్లు పార్టీ అధికారులు అభిప్రాయపడ్డారు. వాస్తవానికి, గత కొన్ని సంవత్సరాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో సంప్రదింపులు కొనసాగిస్తున్నప్పటికీ, భూపతి ప్రకటన ద్వారా విషయాలను వక్రీకరించడం, పార్టీ లో అంతర్గత విభేదాలను మరింత బలపరిచిందని చెప్పవచ్చు. అలాగే, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు అభయ్ పేరుతో కొత్త లేఖ విడుదలై, పార్టీ మారిన వైఖరిని స్పష్టంగా



ప్రకటించింది. లేఖ ప్రకారం, పార్టీ తన సాయుధ ఉద్యమాన్ని తాత్కాలికంగా విరమించి, భవిష్యత్తులో ప్రజా సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు, ఉద్యమ సంస్థలతో కలిసి చర్చలకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. పార్లమెంట్, కేంద్ర హెూంశాఖ, రాష్ట్ర ముఖ్యమంత్రులు, ప్రభుత్వ ప్రతినిధులతో సమన్వయాన్ని కొనసాగిస్తామని తెలిపారు. లేఖలో, గతంలో భూపతి చేసిన ప్రకటనలను కేంద్ర కమిటీ తిరస్కరించిందని, ఆయుధాలను వదిలించే ప్రక్రియలో ప్రజల ప్రయోజనాన్ని ముందుగా ఉంచుతూ, పార్టీ విధానాన్ని అనుసరిస్తున్నట్లు వివరించారు. ఇంతకుముందు, ప్రధాన కార్యదర్శి బసవరాజు మృతి తర్వాత తిప్పిరి తిరుపతి నేతృత్వంలో కొత్త నేతృత్వం ఏర్పడి, భూపతి ప్రకటన విడుదల కావడం సంచలనంగా మారింది. అదనంగా, ఫొటోతో లేఖ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చర్చాస్పద అంశంగా మారింది. భవిష్యత్తులో శాంతి చర్చలను ముందుకు తీసుకువెళ్ళడానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంప్రదింపులు జరుపుతున్నట్టు లేఖలో వివరించారు. మావోయిస్టు పార్టీ, తన ప్రధాన కార్యదర్శి చొరవతో ప్రారంభమైన శాంతి చర్చలను కొనసాగించేందుకు, ఒక నెలకాల వ్యవధి కింద పార్టీ సహచరులను, జైల్లో ఉన్న సభ్యులను సంప్రదించాలని, దారితప్పకుండా ఉద్దేశించిన విధంగా ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ పరిణామాలు పార్టీ అంతర్గత విధానాలకు, భవిష్యత్తు వ్యూహాలకు, ఆయుధాల నియంత్రణకు, శాంతి చర్చల ప్రణాళికలకు కీలక ప్రభావం చూపుతాయి.

# బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం కుట్ర



మొదటిపేజీ తరువాయి..

ఆమె ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలు ప్రకటించే లోపే కులగణన సర్వే వివరాలు వెల్లడించి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మాజీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. హడావిడిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి రాజకీయ ప్రయోజనం పొందడానికి ప్రయత్నిస్తే బీసీలకు అన్యాయం చేసినట్టే అని వ్యాఖ్యానించారు. గ్రామపంచాయతీల వారీగా కుల గణన వివరాలు వెల్లడించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం తెలంగాణ జాగృతి మొదటి నుంచి చిత్తశుద్ధితో పని చేస్తుందని, రిజర్వేషన్ల పెంపు సాధించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం కొన్ని నెలల కిందటే కులగణన సర్వే వివరాలు వెల్లడించింది. ఏ కులం, మతానికి చెందిన వారు తెలంగాణలో ఎంత మంది ఉన్నారో లెక్కలు అసెంబ్లీ వేదికగా సైతం తెలిపింది. అయితే కుల గణన సర్వేను రాష్ట్ర ప్రభుత్వం తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటుందని మాజీ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కులగణన సర్వే వివరాలు బయటపెట్టకుండా బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వ కుట్ర చేస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. కొన్ని రోజుల కిందట బీసీల రిజర్వేషన్లు పెంపు కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దీక్ష చేశారు. తరచుగా బీసీ సంఘాల నేతలను కలిశారు. అన్ని పార్టీల నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం మద్దతు తెలపాలని కోరారు. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా, పోలింగ్ బూత్‌ల ఏర్పాటు వివరాలు సమర్పించాలని ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలతో పాటు గ్రామ సర్పంచ్ ఎన్నిలకు సంబంధించి ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాలు సమర్పించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశించింది. సంబంధిత అధికారులు రూపొందించిన జాబితా, వివరాలను ఎన్నికల కమిషన్‌కు సమర్పించారు. జులై నెలలో హైకోర్టు సెప్టెంబర్ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి డెడ్ లైన్ ఇవ్వడం తెలిసిందే. మరో వారం రోజుల్లో సెప్టెంబర్ పూర్తి కావొస్తుంది. బీసీ రిజర్వేషన్లను తన రాజకీయ అంశంగా తీసుకుని పోరాటం చేస్తున్న కవిత తాజాగా తెలంగాణ ప్రభుత్వంపై కుట్ర ఆరోపణలు చేశారు. కులగణన సర్వే వివరాలు పూర్తిగా ప్రజలతో పంచుకోవాలని, గ్రామపంచాయతీల వారీగా కులగణన వివరాలను బహిర్గతం చేసి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ప్రభుత్వం హడావుడిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని కవిత అభిప్రాయపడ్డారు. బీసీల రిజర్వేషన్లు పెంపు కోసం తెలంగాణ జాగృతి పోరాటం ఆపదని కవిత స్పష్టం చేశారు.

## కెసిఆర్ ఇచ్చిన నిధులతోనే బీర్కూర్ అభివృద్ధి

నిజామాబాద్, సెప్టెంబర్23(సాక్ష్యం: గత ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన నిధులతోనే బీర్కూర్‌ను అభివృద్ధి చేశానని ప్రస్తుత ప్రభుత్వ వ్యవసాయ సలహదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గతంలో ఎన్నో విధాలుగా నియోజకవర్గానికి నిధులు తీసుకుని వచ్చానని అన్నారు. బీర్కూర్ ఎస్సీ వాడలో రూ.65 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడారు. సొంత స్థలాలు ఉన్నవారు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు.

## కేసీఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

ఖమ్మం, సెప్టెంబర్23(సాక్ష్యం: రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు.

## ప్రతిభావంతులకు చైనా ఆహ్వానం

### కెరీర్ అవకాశాలకు పెద్దపీట

బీజింగ్, సెప్టెంబర్23(సాక్ష్యం: 'అమెరికా ఫస్ట్' నినాదంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ ప్రతిభకి తలుపులు మూసేస్తుంటే.. చైనా మాత్రం స్వాగతిస్తోంది. సాంకేతిక, ఆర్థిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రతిభ ఉన్నవారికి చైనా తన దేశ ద్వారాలు తెరిచింది. నేటి ప్రపంచీకరణ ప్రపంచంలో సరిహద్దుల మధ్య ప్రతిభ మార్పిడి ఎంతో కీలకమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి గువో జియాకున్ నొక్కి చెప్పారు. అంతర్జాతీయ నిపుణుల ఆవిష్కరణలకు, కెరీర్ అవకాశాలను పెంపొందించడంలో చైనా తన నిబద్ధతను చాటుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో గువో జియాకున్ మాట్లాడుతూ.. 'ప్రపంచీకరణ ప్రపంచంలో సరిహద్దుల మధ్య ప్రతిభ ప్రవాహం ప్రపంచ సాంకేతిక, ఆర్థిక పురోగతికి కీలకం. మానవాళి పురోగతి.. కెరీర్ విజయం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాలకు చెందిన ప్రతిభా వంతులు వచ్చి తమ వృత్తి నైపుణ్యాలను కొనసాగించడానికి చైనా స్వాగతిస్తుంది' అని గువో జియాకున్ అన్నారు. ఇప్పటికే యువతను ఆకర్షించడానికి చైనా కె. వీసాను ప్రవేశపెట్టింది.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్, **శ్రీ ఖాజా అలీయుద్దీన్** తండ్రి **లేట్ ఖాజా షబ్బీర్ అహ్మద్,** క్రింద పేర్కొన్న షెడ్యూల్డ్ ఆస్తికి పూర్తి యజమాని, షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా బ్యాంకులు/ ఆర్థిక సంస్థల నుండి రుణం పొందాలనుకుంటున్నారు. ఎవరైనా వ్యక్తి/లు పేర్కొన్న ఆస్తిపై ఏవైనా అభ్యంతరాలు/ క్లెయిమ్/ ఆసక్తి/ వివాదం కలిగి ఉంటే, ఈ ప్రచురణ తేదీ నుండి 7 రోజులలోపు దిగువ సంతకం చేసిన వ్యక్తికి తెలియజేయవచ్చు, లేనట్లయితే ఎటువంటి క్లెయిమ్‌లు/ అభ్యంతరాలు స్వీకరించబడవు మరియు నా క్లయింట్ బ్యాంకులు/ఆర్థిక సంస్థలకు అనుకూలంగా షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టి లావాదేవీని పూర్తి చేస్తారు.

**ఆస్తి షెడ్యూల్**

హైదరాబాద్‌లోని ఓల్డ్ మలక్‌పేటలో మునిసిపల్ నెం.16-9-439/1ని కలిగి ఉన్న ఇల్లు, గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తుతో కూడినది, 348.75 చదరపు గజాలు లేదా 291.56 చదరపు మీటర్ల విస్తీర్ణం మరియు దీని సరిహద్దులు: **ఉత్తరం:** పొరుగువారి ఇల్లు, **దక్షిణం:** పొరుగువారి ఇల్లు, **తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగువారి ఇల్లు.

**సం/- పి. సంతోష్ కుమార్, అడ్వకేట్**
**#1-8-506/2/A/1, అద్నాన్ చాంబర్స్,**
**ప్రకాష్‌నగర్, బేగంపేట్,**
**సికింద్రాబాద్-500016.**
**సెల్: 09440067560**



MANAPPURAM HOME FINANCE LTD.
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179

**రిజిష్టర్డ్ కార్యాలయం:** IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
**కార్పొరేట్ కార్యాలయం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. **ఫోన్ నంబర్:** 022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కోసం)

అయితే, కింద సంతకంకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) కింద **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MAHOFIN)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నిబంధన 9తో సహా సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మరియు దానిపై వడ్డీ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న నిబంధనలలోని *[చట్టం] 9వ నియమంతో చదవబడిన సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని **సింబాలిక్** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు క్రింద పేర్కొన్న విధంగా సంబంధిత ప్రతి ఆస్తికి మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి:

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|
| 1 | ఇందిర చెల్పూరి & రఘుచారి చెల్పూరి /MHL01090015049/ కరీంనగర్ | ఇంటి నం. 17-5-123/3, జనగాం రెవెన్యూ గ్రామం, తిలక్‌నగర్, గోదావరిఖని టౌన్, రామగుండం మండలం, పెద్దపల్లి జిల్లా, హనుమాన్ టెంపుల్ దగ్గర, కరీంనగర్, పి.ఓ. గోదావరిఖని, కరీంనగర్, తెలంగాణ, పిన్: 505209 | 19-08-2024 & రూ.5,23,228/- | 18-09-2025 |

తేది: 24 సెప్టెంబర్ 2025 | ప్రదేశం: కరీంనగర్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



SVIT

**SWAMI VIVEKANANDA INSTITUTE OF TECHNOLOGY**
**(UGC AUTONOMOUS) (Approved by AICTE & Affiliated to JNTUH)**
**Accredited by NAAC 'A' GRADE**
**Under the Management of Mahbub College (MHSS)**
Mahbub College campus, patny centre, Secunderabad, Telangana-500003.
**Phone No: 7207824778, 7207824779 website: www.svit.ac.in**

**MBA-NOTIFICATION FOR "B" CATEGORY SEATS 2025-26**

Applications are invited as per rules of Govt of Telangana in force for 30% "B" Category/Management Quota for admission in to first year MBA Course for the year 2025-2026. Admissions made as per the rules of Government of Telangana

| Course | MBA |
|---|---|
| Intake | 120 |
| "B" Category seats | 36 |

Applications are available at the college and in website
**Website: www.svit.ac.in, Tuition Fee: 27,000/-**
Last date for submitting the applications: **04/10/2025**

**Sd/-**
**Secretary**

# ఇండియన్ బ్యాంక్ అసెట్స్ ఫెయిర్ 2025 విజయవంతం

హైదరాబాద్(సాక్ష్యం):
సోమాజిగూడలోని జయ గార్డెన్స్ లో జరిగిన రెండు రోజుల ఇండియన్ బ్యాంక్ అసెట్స్ ఫెయిర్ 2025 ఫీల్డ్ జనరల్ మేనేజర్ (ఎఫ్జీఎం) శ్రీ ప్రణీష్ కుమార్ సమక్షంలో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా శ్రీ ప్రణీష్ కుమార్ మాట్లాడుతూ, ఈ ఫెయిర్ సందర్శించడానికి కు 100 మందికి పైగా కొనుగోలుదారులు రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఫెయిర్ ను




విజయవంతం చేయడంలో అంకితభావంతో కృషి చేసిన ఇండియన్ బ్యాంకు సిబ్బంది మరియు నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫెయిర్ కి వచ్చినట్టు వంటి సందర్శకులతో ఇండియన్ బ్యాంకు సిబ్బంది అమ్మకానికి ఉన్న ఆస్తుల గురించి వివరిస్తూ , వారికి కావలిసిన సమాచారాన్ని అందించారు . న్యాయమైన ప్రక్రియ ద్వారా సరసమైన ఆస్తులను యాక్సెస్ చేయడానికి ఇండియన్ బ్యాంక్ దేశంలోని వివిధ ప్రాంతాలలో అసెట్ ఫెయిర్లను నిర్వహిస్తోంది అని FGM అన్నారు . హైదరాబాద్ ఫెయిర్ లో 120కి పైగా ఆస్తులను ప్రదర్శించాం అని ,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు అధికారులు కస్టమర్లను కోరారు. హైదరాబాద్, మల్కాజిగిరి, కరీంనగర్ జోన్ల అధికారులు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

# గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గ దేవి

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మార్వో జి కృష్ణ నాయక్

చిట్యాల సెప్టెంబర్ 23(సాక్ష్యం):
చిట్యాల పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుచున్నాయి. రెండవ





రోజు మంగళవారం అమ్మవారు గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. మహిళలు కుంకుమార్చనలు చేశారు.చిట్యాల తహసీల్దార్ కృష్ణ నాయక్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తహసిల్దార్ ను ఆలయ కమిటీ సన్మానించారు. అలాగే దీ లివింగ్ ఆఫ్ ఆర్ట్ టీచర్ పల్లపు బుద్ధుడు అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి,వరకాంతం నరసింహారెడ్డి,రుద్రారపు లింగస్వామి,జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్,అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, సహా అర్చకులు దుర్గేష్ శర్మ, గోవిందు శర్మ, శుభం, సూరజ్, భక్తులు రేగొండ వేణుమాధవ్, వల్లాల చంద్రయ్య,తడక కృష్ణ,కుమ్మరి దేవి తదితరులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# ఐద్వా జాతీయ మహా సభలను జయప్రదం చేయాలి

చిట్యాల సెప్టెంబర్ 23(సాక్ష్యం):
హైదరాబాద్ లో 2026సం, జనవరి 25నుండి 28 వ తేదీ వరకు జరిపే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ



మహాసభల ను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక ఇందిరా నగర్ కాలనీలో మంగళవారం నాడు సంఘం జిల్లా, మండల నాయకులతో కలిసి ఆమె మహాసభల కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం దేశ వ్యాప్తంగా ఐద్వా నిరంతరం ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.మహాసభల కరపత్రాలు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో, ఇంటి ఇంటికి తీసుకువెళ్ళి వాటి ప్రాముఖ్యతను వివరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు చెన్నోజు నాగమణి,పన్నాల శశికళ, మేడి సరిత,లావణ్య,మమత,కల్పన,అనిత తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మాధవరెడ్డి కృషి మరువలేనిది

## టిడిపి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య లక్కారం కట్ట మైసమ్మ వద్ద కొబ్బరికాయలు కొట్టిన టిడిపి నాయకులు

చౌటుప్పల్ సెప్టెంబర్ 23 (సాక్ష్యం )
నాడు పంచాయతీరాజ్ మంత్రిగా దివంగత ఎలిమినేటి మాధవరెడ్డి లక్కారం కాలువ నిర్మాణంలో చేసిన కృషి మరువలేనిదని మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం లక్కారం కట్ట మైసమ్మ వద్ద మంగళవారం బడుగు లక్ష్మయ్య, మండలంలోని తేదప నాయకుల తోటి కలిసి కొబ్బరికాయలు కొట్టి చెరువు నీటికి స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వలన మల్కాపురం చెరువు ద్వారా ఖైతాపురం చెరువు నిండి ఆలుగు ద్వారా లక్కారం చెరువులోకి నీళ్లు వస్తున్నాయన్నారు. ఆనాడు టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి పంచాయత్ రాజ్ మంత్రి దివంగత ఎలిమినేటి మాధవరెడ్డి సహకారంతో లక్కారం కాలువ నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. మల్కాపురం తెప్పలచెరువు నుంచి శేషరాశి కుంట, మల్కాపురం, కైతాపురం, లక్కారం, చౌటుప్పల్ గ్రామాల చెరువులోకి నీళ్ల మళ్లింపు కోసం నిధులు వెచ్చించి నిర్మాణం చేయించిన ఘనత దివంగత ఎలిమినేటి మాధవరెడ్డి ది అని వారి చేసిన సేవలను కొనియాడారు. ఇక్కడి ప్రజల కళ మాధవ రెడ్డితో తీరిందని అన్నారు. కానీ కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులతో



ఈ కాలువకు అడ్డుగా నీళ్లు రాకుండా చేశారని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు సైతం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. గత ఐదు సంవత్సరముల నుండి కరువుతో ఉన్న మండల ప్రజలు చెరువులలో నీటి కళ వలన ఆనందాన్ని వెలిబుచ్చుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల పర్వతాలు యాదవ్, మండల పార్టీ అధికార ప్రతినిధి పాశం రఘుపతి ముదిరాజ్, చౌటుప్పల మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్, టిడిపి జిల్లా నాయకుడు యాట వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని చేగుంట మండలానికి చెందిన మదర్ శాలలో అస్వస్థతకు గురైన పిల్లల ఆరోగ్యం నిలకడగా ఉంది :కలెక్టర్

మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్), సెప్టెంబర్ 23:
నాణ్యమైన వైద్య చికిత్సలు అందడంతో విద్యార్థులందరూ సేఫ్ జోన్ లోకి వెళ్లడం జరిగిందని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో పరిశుభ్రమైన వంట ప్రాధాన్యతనిస్తూ ఆహారం కలుషితం కాకుండా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ యాజమాన్యాలను ఆదేశించారు.
మంగళవారం రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి కలుషిత ఆహారం వల్ల విద్యార్థుల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేగుంట మండలం ఇబ్రహీంపూర్ మదర్ శాల ముస్లిం ప్రైవేట్ వసతి గృహంలో బీహార్ రాష్ట్రానికి సంబంధించి పిల్లలు 25 మంది వసతి పొందుతున్నారని 23-09-2025 సోమవారం రాత్రి వారు తీసుకున్న భోజనంలో నాణ్యత లోపించి 10 మంది వాంతులు, విరోచనాలతో అస్వస్థత గురి కావడం జరిగిందని పదిమంది తీవ్ర అస్వస్థతను దృష్టిలో పెట్టుకుని 108 అంబులెన్స్ లో రామాయణం పేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తరలించడం జరిగింది అన్నారు తక్షణ సహాయ చర్యలపై వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే వరకు వైద్య సేవలు



అందించాలని రామాయంపేట వైద్యాధికారులకు అధికారులకు సూచించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. కలుషిత ఆహారం సంఘటనపై పూర్వోపరాలు తెలుసుకోవడానికి మెడికల్ బృందాన్ని కమిటీగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు, విద్యాసంస్థలు, హోటల్స్ రెస్టారెంట్లను ఆహారం పరిశుభ్రతలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.ఆరోగ్యంగా ఉండటానికి వంటగదిని, ఆహారాన్ని శుభ్రంగా ఉంచుకోవడం.ఆహారాన్ని వండే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం, పాత్రలు, కట్టింగ్ బోర్డులను శుభ్రంగా ఉంచడం, తాజా పదార్థాలను వాడటం, వండిన ఆహారాన్ని సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయడం వంటివి పరిశుభ్రమైన వంటలో ముఖ్యమైనవిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట తాసిల్దార్ రజని, డాక్టర్ శివ దయాల్, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# మరో కమిటీ అంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు

## ఖండించిన టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటి

వరంగల్, సెప్టెంబర్ 23 (సాక్ష్యం న్యూస్):
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ ) పేరు చెప్పి శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్లో కొంతమంది పెట్టుకున్న పెట్టుకున్న సమావేశానికి టిడబ్ల్యూజేఎఫ్ కు ఏ సంబంధం లేదని టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్, కార్యదర్శి బొట్ల స్వామిదాస్ లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 22 సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అంటూ నవతెలంగాణ దినపత్రికకు చెందిన విలేకరులు సమావేశం ఏర్పాటు చేసుకొని మరో కమిటీ అంటూ వస్తున్న వార్తల్లో వాస్తవాలు లేవని జర్నలిస్టులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు గమనించగలరన్నారు. వరంగల్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ కమిటీ అట్టి ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య ,రాష్ట్ర నాయకుల సమక్షంలో 5 జులై 2025 (రెండు నెలల క్రితమే) వరంగల్ జిల్లా మహాసభలు పూర్తిచేసుకుని పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకున్నారని గుర్తు చేశారు. అధికారిక యూనియన్ తో సంబంధం లేని వ్యక్తులు, వేర్పాటు వాదులు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ గతంలో సంఘ సభ్యులుగా ఉండి ఎటువంటి కార్యాచరణ చేపట్టకపోవడం, మహాసభలకు కూడ హాజరు కాకుండా



ఇప్పుడు కమిటిని ఎన్నుకున్నాం అంటూ తప్పుడు ప్రచారాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తప్పుడు ప్రచారంలో కూడ నవతెలంగాణ దిన పత్రికకు చెందిన వారు 16 మంది కమిటీ సభ్యులుగా బహిర్గతం చేయగా మాదే పై చెయి అంటూ నవతెలంగాణ దినపత్రికకు చెందిన ఐదుగురు ప్రధాన పదవుల్లో ,మిగతా ముగ్గురు అనుబంధ సభ్యులుగా పెట్టుకుని నామమాత్రంగా ఉండే పదవుల్లో మిగతావారని ప్రకటించి వారి చిత్తశుద్ధిని చాటుకున్నారన్నారు. వారు చేస్తున్నటువంటి ఈ విధమైన చర్యలను గ్రహించిన రాష్ట్ర కమిటీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏ ఒక్కరికి గాని ఎవరి స్వార్ధానికి గాని దాసోహం కాకుండా స్వచ్ఛంద యూనియన్ గా ఉండేందుకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్ద మధ్యతరహా చిన్న మీడియా అందరి సహకారంతో యూనియన్ ను బలోపేతం చేసేందుకు కార్యాచరణ రూపొందించి అన్ని జిల్లాల్లో అందరినీ కలుపుకొని కమిటీలు వేయడం జరిగిందన్నారు.
వరంగల్ జిల్లా కమిటీ రెండు నెలల క్రితమే మహాసభలు పూర్తిచేసుకుని బైలా ప్రకారం పూర్తిస్థాయి కమిటీ నియమించబడిందని, కొత్తగా ప్రచారం చేసుకుంటున్న కమిటీతో తమకు ఎటువంటి సంబంధం లేదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా కమిటీ ప్రకటించింది.
ఈసమావేశంలో అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్, కార్యదర్శి బొట్ల స్వామిదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్, జాతీయ కౌన్సిల్ మెంబర్ మల్లేష్ ,ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్, సంయుక్త కార్యదర్శి భావాండ్ల పెల్లి కిరణ్ కుమార్, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పెండెల శ్రీనివాస్, చంద్ర , యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ నుంచి చెరసాలలోకి పుస్తకం “ యదార్ధం “ : ఎస్సీ కమిషన్ చైర్మన్

## ‘ పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా ‘ సభ్యులతో చైర్మన్ “ కొత్తపల్లి శ్యామూల్ జవహర్ “

## పుస్తక రచయిత డా “ పులుగుజ్జు సురేష్ “ నేటితరం “ అంబేద్కర్ : ఎస్సీ కమిషన్ రాష్ట్ర చైర్మన్

ఒంగోలు బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం:
మంగళవారం నాడు పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజయ్ కుమార్ నేతృత్వంలో విజయవాడలో గల “ ఎస్సీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ “ కొత్తపల్లి శ్యామూల్ జవహర్ “ చేతుల మీదగా “ స్వేచ్ఛ నుంచి చెరసాలలోకి “ పుస్తకాన్ని ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం



జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ “ కొత్తపల్లి శ్యామూల్ జవహర్ “ మాట్లాడుతూ భారతదేశ నేటి తరానికి గర్వించదగ్గ ప్రముఖ రచయిత,బిర్సాముండా జాతీయ అవార్డు గ్రహీత “ నిజమైన అంబేద్కర్ వాది “ డా “ పులుగుజ్జు.సురేష్ “ తనకు మంచి మిత్రుడని, చిన్నతనం నుంచి సురేష్ ఎన్నో ప్రజా ఉద్యమ పోరాటాలలో అలుపెరగని నాయకుడని, దేశవ్యాప్తంగా తనకంటూ ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న బహుజనుల ఉద్యమ నిప్పు కనికంగా ఆయన అభివర్ణించారు. ఇంతటి మహోన్నతమైన ప్రజా ఉద్యమ నేత రచించిన పుస్తకాన్ని తన చేతుల మీదగా ఆవిష్కరణ జరగడం తనకెంతో గర్వంగా ఉందని ఆయన సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు.ప్రతి పౌరుడు “ భారత రాజ్యాంగం “ను చదువుతూనే,నేటి సమాజానికి వాస్తవిక దిక్సూచిగా నిలుస్తున్నటువంటి డా “ పులుగుజ్జు సురేష్ “లాంటి ప్రముఖ రచయితలు రచించిన పుస్తకాలను సైతం తప్పనిసరిగా అభ్యసించాలంటూ ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి చాట్ల పవన్ కుమార్,బలుసుపాటి విజయకుమార్,దార నెహెమ్యా తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నుండి సింగూర్ ప్రాజెక్టు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలి

## వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఏశోబు డిమాండ్

సదాశివపేట, సాక్ష్యం న్యూస్:
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరు నుండి





సింగూర్ ప్రాజెక్టు రోడ్డును పరిశీలించడం జరిగింది.
ఈ సందర్భంగా సంఘం మండల కార్యదర్శి టి.ఏశోబు మాట్లాడుతూ.. మంత్రులు ఎమ్మెల్యేలు రోడ్ల నిర్మాణానికి కోట్ల రూపాయలు హెచ్చిస్తున్నామని చెప్పడమే తప్ప రోడ్ల నిర్మాణం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మకూరు నుండి సింగూర్ ప్రాజెక్టు వరకు సుమారుగా 8 కిలోమీటర్లు రోడ్డు ఉందని ఈ రోడ్డును సుమారుగా 20 సంవత్సరాల క్రితం వేశారని ఈ రోడ్డు పూర్తిగా కంకర తేలి గుంతల మయంగా మారి చెడిపోయిందని అన్నారు. ఈ రోడ్డు గుండా సింగూరు ప్రాజెక్టును చూడడానికి రోజుకు వందలమంది ప్రయాణిస్తారని ఈ రోడ్డు గతుకుల వల్ల సింగూరు పర్యాటకులకు అంతరాయం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ గా ఈ రోడ్డు గుండా ఐదారు గ్రామాల ప్రజలు ప్రయాణిస్తారని ఆరోగ్య సమస్యలు ఉన్న మార్కెట్ కు వెళ్లాలన్న ఈరోడ్డే ప్రధానమని అన్నారు. ఎమర్జెన్సీగా హాస్పిటల్ కి వెళ్లాలంటే గర్భిణీలు చిన్నపిల్లలు సమస్త ప్రజానీకం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సదాశివపేట నుండి సింగూరు వరకు రోడ్డు బాగాలేదు అనే సాకుతోనే గతంలో నడిచేటువంటి ఆర్టీసీ బస్సులు కూడా రద్దు చేశారని, ఆరేడు గ్రామాల స్కూల్ గాని కాలేజీలో గాని బస్సు లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఈ రోడ్డును వేసి బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. లేనియెడల ఈ గ్రామ గ్రామాల ప్రజానీకాన్ని ఐక్యం చేసిపోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, యాదయ్య, నరేష్ వివిధ గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**వలిగొండ/ సెప్టెంబర్ 23 (సాక్ష్యం):** మండల పరిధిలోని చిత్తాపురం గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యం పాలయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందగా వారికి వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో విడుదలైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితులు ఆరూరి లక్ష్మయ్యకు 12 వేలు, కందటి గోవర్ధన్ రెడ్డికి 36 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పీసరి వెంకట్ రెడ్డి, చిన్నం స్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ చేగూరి మత్స్యగిరి, పంతం ఎల్లా గౌడ్, కొంత నవీన్ గౌడ్, కందటి సోమిరెడ్డి, చీరిక ప్రతాప్ రెడ్డి, కొంతం యాదయ్య, వెంకట్ రెడ్డి, బడక సతీష్, కల్లూరి సత్తయ్య, పాశం అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**వలిగొండ/ సెప్టెంబర్ 23( సాక్ష్యం):** రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసేందుకు మండలంలోని పత్తి మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, శ్రీమత్స్యగిరి నరసింహ స్వామి పాలకమండలి ధర్మకర్త ఈతాప రాములు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాకపోవడంతో ప్రైవేట్ వ్యాపారస్తులకు తక్కువ ధరకు విక్రయించి రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సీసీఐ వెంటనే కొనుగోలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని, అధికారులను ఆయన కోరారు.



హనుమాన్ నగర్ 8వ వార్డు

## రోడ్లను పరిశీలించడానికి వచ్చిన మున్సిపల్ కమిషనర్ శివాజీ



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంమంగళవారం నాడు వార్డ్ నం 8 హనుమాన్ నగర్ లో రొడ్ల దుస్థితిని పరిశీలించడానికి విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ శివాజీ ఇంజనీర్ రాజేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ హనుమాన్ మందిరంలోప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అలయ పూజరి శివకొటి ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్ మాజీ కౌన్సిలర్ గుండు రవి కుమార్ కాలనీ వాసులు ఈశ్వరయ్య రత్నరెడ్డి రాంరెడ్డి సంగమేశ్వర్ శంకర్ వంశీగౌడ్ విరేషం సతీష్ విరేశం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సదాశివపేట సీఎం రిలీఫ్ ఫండ్

చెక్కులు అందజేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు

## మునిపల్లి సత్యనారాయణ

**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ మంగళవారం నాడుకాంగ్రెస్ పార్టీ ఆఫీసులో టీజిఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు 9 మందికి 5,80000 రూపాయల చెక్కులు అందజేయడం జరిగింది. చెక్కులు తీసుకున్నవారు టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జయప్రకాశ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్గుండు రవికుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నాచారం నూతన ఇన్స్ పెక్టర్

## ధనుంజయ్ గౌడ్‌ను కలిసిన జంగం అశోక్ బృందం



**ఉప్పల్, సెప్టెంబర్ 23 (సాక్ష్యం).%ా%** నాచారం పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ పెక్టర్ గా ధనుంజయ్ గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు స్థానిక నాయకులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రకుంట వాసులు. జంగం అశోక్, హరి. నాగరాజు. యాదగిరి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన నూతి ప్రణతి ముదిరాజ్



**సాక్ష్యం న్యూస్ హైదరాబాద్ 23:** వలిగొండ మండలం గోకారం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు. నూతి చలపతి కీర్తన దంపతుల కూతురు నూతి ప్రణతి.ఆర్విఎం. ఇనిస్ట్యూట్ మెడికల్ సైన్స్ రీసెర్చ్ సెంటర్ లో. ఓపెన్ కేటగిరిలో ఎంబిబిఎస్ సీట్ సాధించారు. సాక్ష్యం న్యూస్ తో మాట్లాడుతూ కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి అప్పుడే మనం అనుకున్న గోల్స్ సాధించవచ్చు అని చెప్పి వారు తెలిపారు ఎక్కడో మారుమూల గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి ఇక్కడ ఎన్టీఆర్ నగర్లో నివాసం ఉంటూ ఇష్టంగా విద్యను అభ్యసించి ఎంబిబిఎస్ లో సీట్ సాధించానని తెలిపారు నా విజయాన్ని కారణమైన మా తల్లిదండ్రులు ఎంతగానో ప్రోత్సహించారు. మా కూతురు ఎంబిబిఎస్. సీటు సాధించినందుకు మాకెంతో గర్వంగా ఉందని చెప్పి వారి తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు అలాగే పిల్లలు ఏ రంగంలో అయినా రాణించాలంటే తల్లిదండ్రుల యొక్క ప్రోద్బలం ఎంకరేజ్మెంట్ ఉన్నప్పుడే పిల్లలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని వారు తెలిపారు. మాతోపాటు మా గ్రామ ప్రజలు మిత్రులు శ్రేయోభిలాషులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీలకు విరాళం అందజేత



**వలిగొండ/ సెప్టెంబర్ 23 (సాక్ష్యం):** మండల పరిధిలోని అరూరు గ్రామంలో పాత గ్రామపంచాయతీ వద్ద శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉత్సవ విగ్రహాన్ని, అదేవిధంగా అరూరు గ్రామంలోని బీసీ కాలనీలోని శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మండపానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త, గ్రామ మాజీ ఉపసర్పంచ్ జక్కుల నరసింహ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు జక్కుల నరసింహ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలిమినేటి సురేష్, నరేష్, బుర్ర మహేందర్, పిట్టల సుధాకర్, మాటూరి శ్రీకాంత్, గొడ్డేటి మహేష్, బుర్ర మహేష్, బుర్ర శివ, గుడ్డేటి మల్లేష్, ఉడుత మహేష్, బుర్ర నిఖిల్, ఓరుగంటి చందు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల ఉపాధి అవకాశాలు కల్పించాలి




**చిట్యాల సెప్టెంబర్ 23(సాక్ష్యం)** గీత పారిశ్రామిక సహకార సంఘాల కు ప్రభుత్వ జీవో 560 ప్రకారం ప్రతి సొసైటీ కి ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కెటాయించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చొగోని సీతారాములు డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన గీత కార్మిక సంఘం మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నీరా, తాటి ఉత్పత్తుల పరిశ్రమ నల్లగొండ జిల్లా లో ఏర్పాటు చేసి,కల్లు గీత కార్మికుల ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రతి గీత కార్మికుడికి ద్విచక్ర వాహనం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. మామిడి హన్మంతు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనుగుళ్ళ అచ్చాలు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,జి.యం.పి.యస్.జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, సంఘం మండల నాయకులు గునుగుంట్ల క్రిష్ణయ్య, బూరుగు శ్రీను,ఊడుగు సత్తయ్య, వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇరువై మంది తో నూతన మండల కమిటీని ఎంపిక చేశారు.

## మాధవి నగర్ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన కార్పోరేటర్



**అల్వాల్ సర్కిల్ సెప్టెంబర్ 23 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ డివిజన్ పరిధిలోని మాధవి నగర్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, డి ఈ ప్రశాంతి, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బి మేనేజర్ చారి, ఏఈ వరుణ్‌లతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఇళ్లల్లోకి నీరు రావడం, మురుగు నీటి సమస్య, వీధి కుక్కల బెడద పలు సమస్యలను కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యలను అధికారుల కు వివరించి, పనులను త్వరగా చేపట్టి తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో శేఖర్, రామారావు, రెహమత్, కాలనీవాసులు నరేందర్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ డిపార్ట్మెంట్ వారి

## ఆధ్వర్యంలో పదవ జాతీయ ఆయుర్వేద దినోత్సవం






**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి సెప్టెంబర్.23 (సాక్ష్యం న్యూస్ )** ఆయుష్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో పదవ జాతీయ ఆయుర్వేద దినోత్సవం జిల్లా కేంద్రంలో గల లయన్స్ భవన్ నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వెంకట్ రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ వీరన్న, సెక్రటరీ రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాంప్ ఇంచార్జ్, జిల్లా ఆయుష్ ఇంచార్జ్ డాక్టర్ పి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, ఈ శిబిరంలో 300 మందికి పైగా వైద్య సేవలు పొందారని, వచ్చిన వాళ్ళకి వైద్య సేవలు అందించడంతో పాటుగా ప్రతిరోజు ఆచరించవలసిన కనీస యోగాసనాలు నేర్పించి పాటించవలసిన ఆరోగ్య సూత్రాలు తెలిపామన్నారు. రిఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్లు రవికుమార్, పూజిత, సూర్యం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్ మరియు సిబ్బంది కిషన్, రమేష్, ఇందుమతి, సజయ్, వీరన్న, శైలజ, స్వరూప, సుకన్య, యోగా శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే కార్మికుల సమస్యలకు పరిష్కారం: పెద్దారపు రమేష్



**నర్సంపేట సెప్టెంబర్ 23 ( సాక్ష్యం న్యూస్ ) :** సమస్యలతో సతమతమవుతున్న కార్మిక వర్గం సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్యత ఏకైక మార్గమని నర్సంపేట ఐరన్ హార్డ్ వేర్ అండ్ ప్లైవుడ్ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ సి టి యు) గౌరవ అధ్యక్షుడు పెద్దారపు రమేష్ అన్నారు. నర్సంపేట పట్టణంలో ఐరన్, హార్డ్వేర్, ప్లైవుడ్ షాపుల్లో పనిచేసే కార్మికుల సంయుక్త సమావేశం పాశం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంఘ గౌరవ అధ్యక్షులు పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే కార్మిక వర్గం తమ హక్కుల కోసం ఐక్యంగా నిలబడి కలబడితే తప్ప తమ హక్కులను సమస్యలను పరిష్కరించుకోలేరని ఇది చరిత్ర నిరూపించే సత్యమన్నారు. ఆ దిశలో వివిధ షాపుల్లో పనిచేసే కార్మికులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బాధ్యతలను హక్కులను స్వీకరించి ఐక్యతను చాటుకు సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఏఐసిటియు జిల్లా కోశాధికారి ఎండి మాషూక్ మాట్లాడుతూ శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మిక వర్గానికి అఖిలభారత కార్మిక సంఘాల వేదిక (ఏఐసిటియు) అండగా నిలబడి ఉద్యమిస్తుందని తెలిపారు.

**నూతన కమిటీ ఏర్పాటు :** అనంతరం నర్సంపేట ఐరన్ హార్డ్ వేర్ అండ్ ప్లైవుడ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పెద్దారపు రమేష్ అధ్యక్షులుగా పాశం రాజిరెడ్డి ఉపాధ్యక్షులుగా ముత్యాల భద్రయ్య ,ప్రధాన కార్యదర్శిగా కుడుతాళ రాజు కోశాధికారిగా సముద్రాల అశోక్ ,సహాయ కార్యదర్శిగా చింతల శ్రీనివాస్ రెడ్డి ,గౌరవ సలహాదారులుగా మహమ్మద్ మసూక్ కార్యవర్గ సభ్యులుగా దూదే మల్లయ్య మాదాటి మనీ రాసమల్ల కృష్ణమాచారి పోతబోయిన శ్రావణ్ ,సంగేపు శ్రావణ్ ,పి వాసు ,కె శ్రీను తదితలతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవిగా వాసవి మాత

**కోదాడ సెప్టెంబర్ 23 (సాక్ష్యం)** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు స్థానిక కోదండ రామాలయం ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున నుండి అమ్మవారి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ అవోపా సహకారంతో దేవాలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని అవోపా వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ చంద్రయ్య, పట్టణ అధ్యక్షుడు కందిబండ వెంకటేశ్వరరావు లు ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా, నిర్వాహక కమిటీ నారాయణరావు, పైడిమర్రి వెంకటనారాయణ, వెంపటి ప్రసాద్, పత్తి నరేందర్, అవోపా బాధ్యులు చారుగుండ్ల రాజశేఖర్, ఓరుగంటి శ్రీనివాస్, వన్దే రవికుమార్, ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవీటి భరత్ చంద్ర, గరిన శ్రీనివాసరావు, బొగ్గవరపు రామ్మూర్తి, భక్తులు పాల్గొన్నారు. అనంతరం చండీ హోమ కార్యక్రమం నిర్వహించబడింది.

### భూదేవి నగర్ రైల్వే బ్రిడ్జి దగ్గర నీటిని తోడే యంత్రాన్ని అమర్చిన హైడ్రా, జిహెచ్ఎంసి




**వెంకటాపురం సెప్టెంబర్ 23 (సాక్ష్యం న్యూస్)** వెంకటాపురం డివిజన్ పరిధిలోని భూదేవి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి కింద కొద్దిపాటి వర్షానికే నీరు నిలిచి వాహనదారులకు పాదాచార్లకు ఇబ్బందికరంగా మారడంతో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి హైడ్రా కమిషనర్ కు, జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారులకు పరిస్థితిని వివరించి నీటిని తొలగించే మోటార్ ను అమర్చలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి అభ్యర్థనను పురస్కరించుకొని వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి సిబ్బంది భూదేవి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి కింద నీటిని తొలగించే యంత్రాన్ని అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి హైడ్రా కమిషనర్ కు, జిహెచ్ఎంసి, వాటర్ డిపార్ట్మెంట్ ఏఈ కి కృతజ్ఞతలు తెలియజేసారు.

మరిపెడ ప్రాథమిక

## ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరం

– ముఖ్యఅతిథిగా డోర్నకల్ ఎమ్మెల్యే
ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా ంమరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో స్వస్త నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ ముఖ్య అతిధి గా వచ్చి రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు. ఈ శిబిరం లో మొత్తం 20 యూనిట్స్ రక్తం సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్,డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ హితీష్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు యుగంధర్ రెడ్డి, మరిపెడ పట్టణ అధ్యక్షులు తాజ్జుద్దీన్, ఉప్పల వెంటేశ్వర్లు, ఆశ నోడల్ ఆఫీసర్ సక్కుబాయ్, సూపెర్వైసోర్ మంగమ్మ, కృష్ణ, ఆచార్యులు, సుదర్శన్, కృష్ణ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అడ్వాన్స్ టెక్నాలజీ

## సెంటర్ భవన నిర్మాణ పనులు

త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు

**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 23 సెప్టెంబర్** మంగళవారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నాణ్యత ప్రమాణాలు, మిగిలి ఉన్న పనులపై పూర్తి చేయవలసిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని అన్నారు.. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో అత్యాధునిక సాంకేతిక విద్య అందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ జోనల్ మేనేజర్ అనురాధ, డి .ఈ రాందాస్, ఎలక్ట్రికల్ డి ఈ వాణిలత సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వారసత్వంగా అనారోగ్య వ్యవస్థ వచ్చింది

**ఆరోపణలు చేసే వారు అసెంబ్లీకి ఎందుకు రారు**
**జగన్ హయాంలో మౌళిక సదుపాయాలు కూడా మృగ్యం**
**బీపీఎల్, ఏపీఎల్ కుటుంబాలకు ఎన్టీఆర్ వైద్యసేవ**
**పిపిపి విధానంలో వైద్యకళాశాలల అభివృద్ధికి చర్యలు**
**వైద్యారోగ్యశాఖపై చర్చలో మంత్రి సత్యకుమార్**

అమరావతి,సెప్టెంబర్23(సాక్ష్యం: తమకు వారసత్వంగా అనారోగ్య వ్యవస్థ వచ్చిందంటూ ఏపీ వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఆరోగ్యంపై ఏపీ అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చలో మాట్లాడుతూ...ఈ వ్యాఖ్యలు చేశారు. నియామకాల నుంచి ట్రాన్స్‌ఫర్ల వరకూ ప్రతి చోట పొలిటికల్ ఇన్ఫ్యూఎన్స్ కూడా ఉండేదన్నారు. పీపీపీ విధానంలో కాలేజీలు నిర్మించినా ప్రజలకు అందించే సేవల విషయంలో ఇబ్బంది ఉండదని మంత్రి స్పష్టం చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. పీపీపీ విధానంలో వాళ్లు కాలేజీ నిర్మించి 33 ఏళ్ల తర్వాత ప్రభుత్వానికి అప్పగిస్తారని తెలిపారు. ప్రైవేటీకరణకు పీపీపీకి తేడా తెలియకుండా వైసీపీ మాట్లాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచితంగా ఓపీ, 70 శాతం పడకలు ఎన్టీఆర్ వైద్య సేవకు ఉచితంగా కేటాయించాలన్నారు. పీపీపీ విధానంలో నిర్మించిన కాలేజీలపై



ప్రభుత్వమే అజమాయిషి చేస్తుందని వెల్లడించారు. జాతీయ హెల్త్ మిషన్ కింద 40 కార్యక్రమాలకు రూ.100 కోట్లు– కేంద్రం ఇన్సెంటివ్‌లు వచ్చాయని తెలిపారు. డాక్టర్ల అ–టె–ండెన్స్ 8 శాతం పెరిగిందని వెల్లడించారు. క్యాన్సర్‌కు ముందస్తు పరీక్షలు నిర్వహించి వ్యాధినిర్ధారణ నిర్వహిస్తున్నామని సభలో మంత్రి తెలియజేశారు. మౌళిక సదుపాయాల కోసం గత ప్రభుత్వం ఏమీ చేయలేదని విమర్శించారు. కాంప్రహెన్సివ్ క్యాన్సర్ సెంటర్ కర్నూలు, కడప, విశాఖలో, గుంటూరులో ఏర్పాటు–చేశామన్నారు. 30 పాయింట్స్ యాక్షన్ ప్లాన్ తీసుకొచ్చి ఎక్కడికక్కడ ఆడిట్ చేస్తున్నామన్నారు. యూనివర్సియల్ హెల్త్ కేర్ సెంటర్ ను తీసుకువస్తున్నామని చెప్పారు. బీపీఎల్, ఏపీఎల్ కుటుంబాలకు ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా వైద్యం అందిస్తున్నామని అన్నారు. అబద్దాలు చెప్పడమే అలావాటుగా మారిన పార్టీ వైసీపీ అంటూ సత్యకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గొడ్డలి పోటును గుండెపోటుగా చిత్రీకరించిన వారు మెడికల్ కాలేజీలను అమ్మేస్తున్నారని అంటున్నారని ఫైర్ అయ్యారు. నాలుగు సంవత్సరాల్లో రూ.8,420 కోట్లు– ఖర్చు చేయాల్సి ఉండగా గత ప్రభుత్వం రూ.1550 కోట్లు– మాత్రమే ఖర్చు చేసిందని వివరించారు. రూ.1550 కోట్లు– నబార్డు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ ఫండ్స్ దీనిలో ఉన్నాయన్నారు. సంవత్సరానికి రూ.387 కోట్లు– ఖర్చు చేశారని.. ఇదే విధంగా జరిగితే 18 సంవత్సరాలు పడుతుందని తెలిపారు. ఐదు కాలేజీల్లో తరగతులు కూడా జరుగుతున్నాయని జగన్ అంటు–న్నారని.. మీ వాదనలో నిజం ఉంటే సభకు రావాలని... వచ్చి చర్చలో పాల్గొనాలని సవాల్ చేశారు. పార్వతీపురం భూమిని సేకరించకుండానే మెడికల్ కాలేజీ కట్టేశాం అంటున్నారని అన్నారు. పీపీపీ మోడ్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పారు. యాజమాన్య హక్కు తమ వద్దే ఉంటుందన్న వారు ఇచ్చేది కేవలం లీజు మాత్రమే అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మేము వస్తే ఈ కళాశాలల నిర్మాణం రద్దు చేస్తా అని ఎలా అంటారు.. ఈ రాష్ట్రమేమైనా మీ జాగీరా మీరేమైనా పాలేగాళ్లా. చంద్రబాబు, వాజ్ పాయ్ గారితో కలిసి అధికారం లో ఉన్నప్పుడు 17 మెడికల్ కాలేజీలు తెచ్చారు. గతంలో ఎన్డీయే హయాంలో నిత్యం ఢిల్లీ వెళ్ళి కాలేజీలు కావాలని అడిగేవారు. మీరు ఎప్పుడైనా కళాశాలలు కావాలని అడిగారా. చంద్రబాబు నాయుడు వాడారు కనుక ప్రజా వేదికను కూల్చారు. కానీ మేము మాత్రం పులివెందులలోని మెడికల్ కాలేజీని పూర్తిచేశాం' అని వెల్లడించారు. మెరుగైన నిర్వహణ కోసమే కొత్త వైద్య కళాశాలను పీపీపీ విధానంలో ఏర్పాటు– చేసినట్లు– మంత్రి తెలిపారు. యూపీతో పాటు– నాలుగైదు రాష్ట్రాల్లో వైద్య కళాశాలలు పీపీపీ విధానంలో ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా తాము చూసుకోవాలన్నారు. జగన్ హయాంలో ఏడాదికి రూ. 300 కోట్లు– మాత్రమే వైద్య కళాశాల కోసం ఖర్చు చేశారని చెప్పుకొచ్చారు. పులివెందుల వైద్య కళాశాలకు కూడా సరిగ్గా నిధులు కేటాయించి ఖర్చు చేయలేదని తెలిపారు. జాతీయ వైద్య మండలి పులివెందుల కాలేజీకి అనుమతి నిరాకరించిందన్నారు. జగన్ హయాంలో ప్రభుత్వ వైద్య కాలేజీల్లో పేమెంట్ సీట్లు– పెట్టారని.. మేనేజ్మెంట్ కోటా, ఎన్ఆర్ఐ కోటా పెట్టి ఎంబీబీఎస్ సీట్లు– అమ్మాలని చూసింది జగన్ మాత్రమే అంటూ ఫైర్ అయ్యారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు పీపీపీ విధానం వ్యతిరేంచటం సిగ్గుచేటని అన్నారు. దీనిపై చర్చించటానికి తాము సిద్ధంగా ఉన్నా... జగన్ అసెంబ్లీకి రావటం లేదన్నారు. పేదలకు వైద్య విద్య అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టు–బడి ఉందని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది కల్లా నాలుగు వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో అందుబాటు–లోకి తెస్తామన్నారు. టెండర్ ప్రక్రియను పారదర్శకంగా చేస్తున్నామన్నారు మంత్రి. కావాలంటే వైసీపీ వాళ్లు వచ్చి టెండర్లు వేయవచ్చని తెలిపారు. వైసీపీ వాళ్లు వైద్య కళాశాలల వద్దకు వెళ్లి సెల్ఫీలు తీసుకుంటు–న్నారని.. కేవలం కాలేజీ భవనాలు నిర్మించిన పులివెందులకు మాత్రం వెళ్లి ఫొటోలు దిగారన్నారు. భవనాలు లేని బాపట్ల, పార్వతీపురం వంటి ప్రాంతాలకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. నాలుగేళ్లు కాదు నలభై ఏళ్ల తర్వాత కూడా జగన్ వచ్చేది లేదని స్పష్టం చేశారు. చంద్రబాబు హయాంలో ఒక్క కాలేజ్ కూడా రాలేదని జగన్ అవినీతి పత్రికలో వార్తలు రాస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో 2004 ముందు 9 కాలేజీలు, 2014లో 6 కాలేజీలు వచ్చాయని తెలియజేశారు. జగన్ హయాంలో కేంద్రం నుంచి నిధులు వచ్చినా కాలేజీలు కట్టలేదన్నారు. 22 వేల 575 ఉచిత సీట్లు– చంద్రబాబు హయాంలో వచ్చాయని గుర్తుచేశారు. గుంటూరు, కాకినాడ కాలేజీల్లో చదివిన వారు ఇప్పుడు తమ డబ్బులతో కాలేజీలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని... రాబోయే రెండేళ్లలో 9 కాలేజీలు అందుబాటు–లోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. వెనకబడిన ప్రాంతాల ప్రజలకు మంచి వైద్యం అందిస్తామని సభలో మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ మనందరి లక్ష్యం

**ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యం**
**ఏపీలో 98 శాతం ఆస్పత్రుల్లోనే ప్రసవాలు**
**సిజేరియన్ల నిరోధానికి తక్షణ చర్యలు**
**అసెంబ్లీలో వైద్యారోగ్యశాఖపై చర్చలో సిఎం బాబు**
**120ఏళ్లలో తినాల్సింది 40 ఏళ్లలోనే లాగించేస్తున్నాం**
**అందుకే అనారోగ్యాల బారిన పడుతున్నాం**
**ఇది మీకు కూడా వర్తిస్తుంది అధ్యక్షా..!**
**సభలో నవ్వులు పూయించిన చంద్రబాబు**
**ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక**

అమరావతి,సెప్టెంబర్23(సాక్ష్యం: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మనందరి ఆకాంక్ష అని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో మంగళవారం వైద్యా, ఆరోగ్య శాఖ పై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. 2026 నాటికి ఏపీలో 5.37 కోట్ల మంది జనాభా ఉంటారని వెల్లడించారు. 2047 నాటికి భారత్ జనాభా 162 కోట్లు దాటుతుందని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. 2047 నాటికి చైనా జనాభా 100 కోట్లే ఉంటుందని తెలిపారు. ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యమని సూచించారు. దక్షిణాదిలో జనాభా క్రమంగా తగ్గుతోందని చెప్పుకొచ్చారు. యూపీ, బిహార్ వల్లే జనాభా బ్యాలెన్స్ అవుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గుతోందని తెలిపారు. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య జాతీయ సగటు కంటే ఎక్కువ అని వివరించారు. డబళయ్లూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మనదగ్గరే ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఏపీలో ప్రస్తుతం 1.15 లక్షలమంది వైద్యులు ఉన్నారని వెల్లడించారు. భారతదేశంలో సగటు– జీవితకాలం 70 ఏళ్లు అని వివరించారు.మనదేశంలో ఇమ్యూనైజేషన్ 97 శాతమని చెప్పుకొచ్చారు. ఏపీలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు 42 శాతమేనని వివరించారు.ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించామని వెల్లడించారు. త్వరలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో 100 శాతం సాధిస్తామని ఉద్ఘాటించారు. గర్భిణుల్లో అనీమియా 32 శాతం ఉందని తెలిపారు. సిజేరియన్‌లో మనమే నెంబర్‌వన్.. ఇది సరికాదని చెప్పుకొచ్చారు. 90 శాతం సిజేరియన్లు ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో 90 శాతం సిజేరియన్ ఆపరేషన్లు ప్రైవేటు–ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని.. తమ ప్రభుత్వం ఇలాంటి ధోరణిని ఏమాత్రం ఆమోదించ బోదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలని, యోగా నేర్పించే పరిస్థితి రావాలని.. దీనిపై ఇప్పటు–÷–నంచే శ్రద్ధ పెట్టాలని, పిలిచి మాట్లాడాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు సూచించారు. ఎప్పుడైనా సరే ఆపరేషన్.. ఆపరేషనే. భగవంతుడు ఇచ్చిన సహజసిద్ధమైన శరీరాన్ని కోయడం మంచిది కాదు. సిజేరియన్‌లో అగ్రస్థానంలో ఉన్నాం.. ఇది సరికాదు. ఇలాంటివి ఎలా నియంత్రించాలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరిగితే.. అందులో 42 శాతం ప్రభుత్వాస్పత్రుల్లో జరుగుతున్నాయని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా క్రమంగా తగ్గుతోంది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ తగ్గిపోతోంది. యూపీ, బిహార్ వల్లే భారత్‌లో జనాభా బ్యాలెన్స్ అవుతోంది. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య.. జాతీయ సగటు కంటే ఎక్కువగానే ఉంది. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మన వద్ద ఎక్కువే ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.15 లక్షల మంది వైద్యులు ఉన్నారు. మన దేశంలో సగటు– జీవిత కాలం 70 ఏళ్లుగా ఉంది. ఇమ్యునైజేషన్ 97 శాతం సాధించాం. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించాం. త్వరలోనే వంద శాతం సాధిస్తాం. గర్భిణుల్లో అనీమియా 32 శాతంగా ఉందని వివరించారు.వైద్యారోగ్యశాఖపై చర్చకు సమాధానం ఇచ్చిన సందర్భంగా సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో నవ్వులు పూయించాయి. మనిషి సగటు–వయసు 120 ఏళ్లు.. కానీ, 40 ఏళ్లలో 120 ఏళ్లకు తినాల్సిన ఆహారాన్ని తినేస్తున్నాం. అది మీక్కూడా వర్తిస్తుంది అధ్యక్షా.. అంటూ ఉపసభాపతి రఘురామకృష్ణను ఉద్దేశించి చంద్రబాబు నవ్వుతూ వ్యాఖ్యానించారు. దీంతో ఎమ్మెల్యేలతో పాటు– ఉపసభాపతి సైతం నవ్వులు చిందించారు. అనంతరం చంద్రబాబు ప్రజారోగ్యంపై కీలక ప్రసంగం చేశారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య డేటా ప్రభుత్వం వద్ద ఉండేలా చర్యలు



చేపడుతున్నాం. రెండో బిడ్డని వద్దనుకొనేవారు క్రమంగా పెరుగుతున్నారు. ప్రతి ఒక్కరికీ 41 రకాల వైద్య పరీక్షలు చేయించి హెల్త్ రికార్డు నమోదు చేస్తాం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ రూ.2.5లక్షల ఆరోగ్యబీమా కల్పిస్తున్నాం అని సీఎం తెలిపారు. 'ఆహారమే ఔషధం.. వంటశాలే ఫార్మసీ' అనేది ప్రతిఒక్కరూ పాటించాని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అనారోగ్య కారణాలతో ప్రధాని మోదీ, తాను ఎప్పుడూ సెలవు తీసుకో లేదన్నారు. కావాల్సిన దానికంటే ఎక్కువ తినేయడం వల్లే అనారోగ్యాలు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ జీవన విధానం మార్చుకోవాలి. పంచదార, ఉప్పు, వంట నూనెలను వీలైనంత వరకు తగ్గించుకోవాలి. ప్రశాంతంగా జీవించడం 8గంటలు నిద్రపోవడం అందరికీ తప్పనిసరి. ఆస్పత్రుల్లో చికిత్సకంటే రూమ్‌ల ధరలు ఎక్కువగా పెరిగిపోయాయన్నారు. 'కొందరు ఫిజికల్‌గా కనబడరు. కానీ, ఆరోగ్య సమస్యలుంటాయి. నేను 1997లో పోలీసులను చూసి ఎవరికైనా పొట్ట ఉంటే వెంటనే వెళ్లి వ్యాయామం చేయాలి.. ఇంకోసారి ఇలా కనిపిస్తే వదిలిపెట్టనని చెప్పేవాణ్ని. చాలా మంది వైద్యులూ పేషెంట్లే. వారికి ఉండే నాలెడ్జ్‌ని వేరేవాళ్లకు షేర్ చేస్తారు తప్ప ఆచరించని వారు ఉంటారు. ఎమ్మెల్యేలు ముందు ప్రాక్టీస్ చేయండి. పోషకాహారం మితంగా తినండి. ఎక్కువ రోజులు ఆనందంగా ఉండండి. బతికినంత కాలం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనేదే నా కోరిక. ఇంటికి వెళ్లి ఆనందంగా నిద్రపోండి. ఉదయం ఎన్ని పనులు ఉన్నా.. 45 నిమిషాలు లేదా గంట పాటు– యోగా, వ్యాయామమైనా చేయండి. హార్డ్ వర్క్‌వద్దు. స్మార్ట్ వర్క్ చేయండి. ఇప్పుడంతా వర్చువల్. చేసే పని పాజిటివ్‌గా చేయండని సూచించారు. సభలో సీఎం ప్రసంగం అనంతరం ఉపసభాపతి రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ.. భగవంతుడు ఇచ్చిన 120 ఏళ్ల ఆయుర్ధాయం దిశగా ఆరోగ్యాంధ్రప్రదేశ్ తప్పకుండా ముందుకెళ్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. నాకు ఇచ్చిన సూచనల్ని కూడా తప్పకుండా పాటిస్తా. కాకపోతే కొంచెం ఆలస్యంగా చెప్పారు. మా అచ్చెన్నాయుడు గారు, నేను పాటిస్తాం అని సరదాగా అన్నారు.అనంతరం ఉపసభాపతి సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు– ప్రకటించారు.

## ఇల్లు నిర్మించుకునే వారికి బాసట

**యూనిట్ ధర పెంచే ఆలోచన ఉందన్న మంత్రి**

అమరావతి,సెప్టెంబర్23(సాక్ష్యం: కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారికి యూనిట్ ధర పెంచేందుకు ప్రభుత్వం ఆలోచిస్తోందని మంత్రి పార్థసారథి అన్నారు. వైసీపీ కేటాయించిన ఇళ్లను ఆపకుండా నిర్మాణం పూర్తికి తోడ్పాటు– ఇస్తున్నామని సభలో తెలియజేశారు మంత్రి. జగనన్న కాలనీల ఇళ్ల కోసం భూముల సేకరణ విషయంలో అక్రమాలు జరిగాయని మంత్రి పార్థసారథి ఆరోపించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో ఇళ్ల నిర్మాణంపై అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. సొంత స్థలం ఉన్న వారికి ఇళ్లు నిర్మించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. ఆవ భూముల కుంభకోణంపై విజిలెన్స్ విచారణ ఏమైందో చెప్పాలని ఎమ్మెల్యే బత్తుల అన్నారు. సెంటు భూమి కోసం కేటాయించిన స్థలాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేయాలని మంత్రికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సూచించారు. ఎమ్మెల్యేల ప్రశ్నలకు మంత్రి పార్థసారథి సమాధానం ఇచ్చారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకుండా బిల్లులు ఆపివేసిందన్నారు. రూ.900 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో పెట్టిందని తెలిపారు. ఆవ భూముల కుంభకోణంపై విజిలెన్స్ విచారణ ప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# తల్లికి వందనపై మండలిలో వాడీవేడి చర్చ

**కొందరికే ఇస్తూ..అబద్దాలుచెబుతున్నారు**
**సర్కార్ తీరుపై మండిపడ్డ విపక్షనేత బొత్స**
**అందరికీ ఇస్తున్నామని..ఫీజు బకాయిలపై చర్చకు సిద్ధం**
**మండలిలో విపక్ష సభ్యుల ప్రశ్నలకు లోకేవ్ సమాధానం**
**హోంమంత్రి అనిత వ్యాఖ్యలకు నిరసనగా వైకాపా వాకౌట్**

అమరావతి,సెప్టెంబర్23(సాక్ష్యం: తల్లికి వందనం పథకంపై వైసీపీ ఎమ్మెల్సీలకు మంత్రి నారా లోకేష్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. మంగళవారం శాసనమండలి సమావేశాల ప్రశ్నోత్తరాల్లో భాగంగా తల్లికి వందనం లబ్ధిదారులు ఎంతమంది అంటూ శాసనమండలిలో వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమ్మఒడి రాలేదు తల్లికి వందనం వస్తోందంటూ వైసీపీ ఎమ్మెల్సీలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో అమ్మఒడి పేరిట కొందరికే పథకాన్ని పరిమితం చేశారని విమర్శించారు. తల్లికి వందనం కింద కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ రూ.15వేలు ఇస్తోందని లోకేశ్ వివరించారు. పారిశుద్ధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ వర్కర్లకు తల్లికి వందనం వర్తించట్లేదని మండలి ఛైర్మన్ అడిగారు. అందరికీ వర్తించేలా జీవో లేదా మెమో ఉందా అని మంత్రిని ప్రశ్నించారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులకు తల్లికి వందనం వర్తించేలా జీవో ఉందంటూ జీవోలోని అంశాన్ని ఛైర్మన్‌కు చదివి వినించారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు తమకూ వర్తింపచేయాలనే వినతి ప్రభుత్వ పరిశీలనలో ఉందని.. చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఇకపోతే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంత్రిగా అన్ని అంశాలు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. వైకాపా హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్



బకాయిలు పెట్టిందిగాక.. మాపై విమర్శలా? అని వైకాపా సభ్యులను లోకేశ్ నిలదీశారు. గత ప్రభుత్వ పాలనలో ఏ ఏడాది ఎంత బకాయి పెట్టారో అందరికీ తెలుసన్నారు. సభలో తాను పరుష వ్యాఖ్యలు చేసినట్లు– బొత్స చేసిన విమర్శలు అవాస్తవమన్నారు. అలా తాను ఏం మాట్లాడానో చెప్పాలన్నారు. బొత్స సీనియార్టీని గౌరవిస్తానని.. తప్పుడు ప్రచారం చేయొద్దని లోకేశ్ హితవు పలికారు. శాసనసభ సమావేశాలకు దూరంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ... శాసన మండలిలో మాత్రం ప్రభుత్వాన్ని నిలదీస్తోంది.. దీంతో, మండలిలో కూటమి వర్సెస్ వైసీపీగా మారింది పరిస్థితి.. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాం అన్నారు.. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. సమాజంలో మార్పు రావాలంటే నైతిక విలువలు పెంపొందాలి అన్నారు.. ప్రభుత్వం చాగంటి కోటేశ్వరరావు సలహాదారుగా పెట్టుకున్నాం.. ఆయన రాసిన పుస్తకాలు ముద్రించి విద్యార్థులకు అందిస్తున్నాం.. ఆయన ఒక్క రూపాయి జీతం, ఇతర సౌకర్యాలు ఏమీ తీసుకోకుండా పనిచేస్తున్నారని వెల్లడించారు.. ఎస్సీ, బీసీ విద్యార్థులకు విడిగా క్లాసులు పెట్టామన్న సమాచారం ఉంటే ఇవ్వండి.. చర్యలు తీసుకుంటాం అన్నారు మంత్రి లోకేష్.. అయితే, సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానాలకు పొంతన లేదని విపక్షనేత బొత్స సత్యనారాయణ విమర్శించారు.. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై ప్రశ్న అడిగాం.. ఫీజుల నియంత్రణ కోసం కమిటీ– వేస్తున్నామా? లేదా? అని అడిగాం.. ఆర్టీఈ యాక్ట్ గురించి తీసుకున్న చర్యలేంటి అని ప్రశ్నించారు బొత్స.. అయితే, నేను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలన్నారు. ప్రభుత్వం 50 వేల మంది పిల్లలకు ఆర్టీఈ ప్రకారం విద్యను అందించాం అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.. శాసన మండలిలో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానాన్ని మండలి ఛైర్మన్ తిరస్కరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై వైఎస్సార్‌సీపీ చర్చకు పట్టుబట్టింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై మంత్రి నారా లోకేష్ అబద్ధపు వ్యాఖ్యలను ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. మేం బకాయి పెట్టినట్లు– లోకేష్ చేస్తున్న వ్యాఖ్యలు అవాస్తవం అని బొత్స మండిపడ్డారు. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్‌కు మండలి వివక్ష నేత బొత్స సత్యనారాయణల మధ్య వాగ్వివాదం జరిగింది. సభలో సీనియర్, జూనియర్ అనే తేడాలు ఉండవు. ఎవరైనా సభా మర్యాదలు పాటించాలి. కొన్ని పరుష పదాలు వాడకూడదు.. కొన్ని నేర్చుకోండి. మంత్రి లోకేష్ చెప్పినట్లుగా మేం బకాయిలు పెట్టామన్నది అవాస్తవం. చర్చకు రండి మేము సిద్ధంగా ఉన్నాం. సభను తప్పుదోవ పట్టించి ప్రజలు మధ్య పెడితే కుదరదని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో అవుట్ సోర్సింగ్ వర్కర్లకు పథకం అమలు అయ్యింది.. వారికి ఇప్పుడు నిలిపివేశారు.. వారికి అమలు చేసే అవకాశం ఉందా? అంటూ మండలి ఛైర్మన్ మోషేన్ రాజు.. మంత్రి లోకేష్‌ను అడిగారు మున్సిపాలిటీల్లో పనిచేసే వర్కర్స్ జీతాలు 12 వేలు.. రూరల్ ప్రాంతంలో 10 వేల కంటే తక్కువ ఉన్నవారికి పథకం వర్తిస్తుందని మంత్రి లోకేష్. సమాధానమిచ్చారు. మున్సిపాలిటీలో 18 వేలు వేతనం ఉంది.. మీరు 12 వేలు నిబంధన పెడితే పథకం ఏ విధంగా వాళ్లకు అందుతుందంటూ మండలి ఛైర్మన్ ప్రశ్నించారు. దీంతో పరిశీలిస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. తల్లికి వందనంపై చర్చలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, బొమ్మి ఇజ్రాయేలు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యార్థుల కోసం అమ్మఒడి కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. ఈ ప్రభుత్వం దాన్ని కాపీ కొట్టి తల్లికి వందనం అని పేరు పెట్టారు. 67 లక్షల మందికి విద్యార్థులకు పథకం ఇస్తామని 54 లక్షల మందికి మాత్రమే ఇచ్చారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు.. రెండో ఏడాది అరకొరగా ఇచ్చారు. నిబంధనల పేరుతో అనర్హుల సంఖ్యను పెంచారు. కరెంట్ బిల్లు 300 దాటినా పథకం కట్ చేశారని అన్నారు. ఇకపోతే శాసన మండలి నుంచి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు వాకౌట్ చేశారు. హోంమంత్రి అనిత వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. హోంమంత్రి వ్యాఖ్యలపై వైఎస్సార్‌సీపీ సభ్యులు అభ్యంతరం తెలిపారు.

# జాబ్ క్యాలెండర్‌ను తక్షణమే విడుదల చేయాలి

## – డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ పట్టణం కేంద్రంలో మానుకోట నిరుద్యోగ జేఏసీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీకి ముఖ్య అతిథిగా డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అనంతరం పోటీపరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు, విద్యార్థి సంఘాల నేతలు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు. లైబ్రెరీ నుండి ర్యాలీగా, నినాదాలతో సాగిన ర్యాలీ అనంతరం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్, నిరుద్యోగ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ ,రాకేష్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మానుకోట ఒక ఉద్యమాల గడ్డ, తెలంగాణ ఉద్యమ సమయంలో ఇక్కడి యువత, సామాన్య ప్రజలు చూపిన తెగువ ఎంతో స్ఫూర్తిని రగిల్చింది. మానుకోట రాళ్ళ ఘటన తెలంగాణ తెగింపుకు ఒక నిదర్శనం. ఈ గడ్డపై నుండి మొదలైన ఏ ఉద్యమం ఓడిపోలేదు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని గ్రామీణ ప్రాంతంలో మొదలైన ఈ ఉద్యమం యావత్ తెలంగాణ యువతను కదిలించడం ఖాయం. 10 ఏళ్ల అధికారానికి దూరమైన కాంగ్రెస్ పార్టీ, ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలని ఎన్నికల సమయంలో ఎగ్రాసు పాటపడినట్టి ఎన్నికల హామీలు ఇచ్చింది.ఎన్నికలంతసేపు గ్రామాల్లో బస్సు యాత్రలు చెయ్యడానికి నిరుద్యోగులను వాడుకొని ఎన్నికలు కాగానే ఎన్నికల సామాగ్రిని వాడి పడేసినట్టు నిరుద్యోగులను గాలికి వదిలేశారు.ఒడ్డెక్కేదాక ఓడమల్లన్న ఒడ్డెక్కిన తర్వాత బోడ మల్లన్న అనడం కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య.పైగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి అవి తాము ఇచ్చినట్టుగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 1. యూత్ డిక్లరేషన్ ను తక్షణమే అమలు చేయాలి. 2. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి. 3. కానిస్టేబుల్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలి. 4. డీఎస్సీ పోస్టులు వేయాలని, స్పోర్ట్స్ కోటాలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలి. 5. గురుకుల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలి. 6. గ్రూప్ ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలి. 7. జీవో 46 రద్దు చేయాలి. 8. గ్రూప్ –1 బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. 10. విద్యార్థినిలకు ఉచిత స్కూటీ లు అందజేయాలి. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జాతీయ సహాయ కార్యదర్శి శాంతికుమార్,రాష్ట్ర అధ్యక్షులు బుర్ర వీరభద్రం,కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్, ప్రవీణ్, పురుషోత్తం యాదవ్, డి ఎస్ ఎఫ్ ఐకోర్ కమిటీ సభ్యులు ఎర్ర దిలీప్, రమేష్,శివ వర్మ, యుగంధర్, కిరణ్, దేవేందర్, వినయ్, సంతోష్, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# "జర్మనీలో పరిశోధన దినం.. పీహెచ్‌డీకి ప్రాధాన్యత ఓయూలో ప్రత్యేక కార్యక్రమం





**సికింద్రాబాద్, సెప్టెంబర్ 23 (సాక్ష్యం)** ఉస్మానియా విశ్వవిద్యాలయం, డీఏఏడీ ఇన్ఫర్మేషన్ సెంటర్, చెన్నై మరియు ఆఫీస్ ఆఫ్ ఇంటర్నేషనల్ అఫైర్స్ సంయుక్తంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం క్యాంపస్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్లో "జర్మనీలో పరిశోధన దినం %–% పీహెచ్‌డీకి ప్రాధాన్యత" అనే కార్యక్రమాన్ని నిర్వహించాయి. జర్మనీలో ఉన్నత విద్య, ప్రత్యేకించి డాక్టోరల్ పరిశోధన, మరియు ఆర్థిక సహాయ అవకాశాలపై విద్యార్థులు, పరిశోధకులలో అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఓఐఏ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. విజయ స్వాగత ఉపన్యాసంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఉన్నత విద్యలో ప్రపంచ స్థాయి అనుభవాలు, అంతర్జాతీయ సహకారాల ఆవశ్యకతను ఆమె వివరించారు.హైదరాబాద్‌లోని ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ గౌరవ కాన్సుల్ అమితా దేశాయ్ ప్రసంగిస్తూ, భారతదేశం, జర్మనీ మధ్య పెరుగుతున్న విద్యా, పరిశోధన భాగస్వామ్యాలను గురించి తెలిపారు. ఉన్నత విద్య, పరిశోధనల కోసం డీఏఏడీ ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు.ప్రొఫెసర్ సి. కాశీం.. భారతదేశం, జర్మనీ మధ్య గల చారిత్రక, సాంస్కృతిక సంబంధాలపై ప్రసంగించారు. జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, జర్మన్, ఫ్రెంచ్ వంటి విదేశీ భాషలను నేర్చుకోవడం ద్వారా తమ అవకాశాలను విస్తరించుకోవాలని ఆయన ఉద్బోధించారు.డీఏఏడీ ఇన్ఫర్మేషన్ సెంటర్, చెన్నై ప్రాంతీయ అధికారి కవితా సోమసుందరం "జర్మనీలో పరిశోధన మరియు డీఏఏడీ నిధులు" అనే అంశంపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. జర్మనీలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే భారతీయ విద్యార్థుల కోసం అందుబాటులో ఉన్న వివిధ స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లు, పరిశోధనా సహాయక విధానాలను ఆమె వివరించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ కంచ తమ వ్యక్తిగత అనుభవాల ఆధారంగా జర్మనీలో పరిశోధన గురించి విలువైన విషయాలు తెలిపారు.జర్మనీలోని మ్యాక్స్ ప్లాంక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాలిక్యులర్ ప్లాంట్ ఫిజియాలజీకి చెందిన పీహెచ్‌డీ విద్యార్థిని కరిష్మా కుమారి ఆన్‌లైన్‌లో ప్రత్యక్షంగా తన అనుభవాలను పంచుకున్నారు. జర్మనీ పరిశోధనా వాతావరణానికి అలవాటుపడటం, అక్కడ లభించిన అవకాశాల గురించి ఆమె మాట్లాడారు.ఓఐఏ సంయుక్త డైరెక్టర్ డాక్టర్ నాగేశ్వర రావు అమంచి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఆ తర్వాత జరిగిన ప్రశ్నోత్తరాల సెషన్‌లో విద్యార్థులు అడ్మిషన్లు, స్కాలర్‌షిప్‌లు, కెరీర్ అవకాశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఓఐఏ సంయుక్త డైరెక్టర్ డాక్టర్ హమీద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పరిశోధనా పండితులు, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, డైరెక్టర్లు, డీన్లు, సీనియర్ అధ్యాపకులు, ప్రొఫెసర్లు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉస్మానియా విశ్వవిద్యాలయం తన విద్యార్థులకు అంతర్జాతీయ విద్యా, పరిశోధన అవకాశాలను ప్రోత్సహించడంలో గల నిబద్ధతను మరోసారి చాటి చెప్పింది. "ఉన్నత విద్య అంతర్జాతీయీకరణ"లో భాగంగా, గౌరవనీయ వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్, డీఏఏడీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నిధులతో అంతర్జాతీయ సహకారాలు, అధ్యాపకులు, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారు.

### మృతుడు కుటుంబాన్ని

# పరామర్శించిన జాతీయ నాయకులు

– బీజేపీ మంచి కార్యకర్తను కోల్పోయింది

– మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్






**సెప్టెంబర్ 23 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** దంతాలపల్లి మండలం కేంద్రానికి చెందిన మండల బిజెపి యువమోర్చా నాయకుడు అల్లం సాయికుమార్ ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబాన్ని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు,మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ లు మంగళవారం పరామర్శించి మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి వారి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ మంచి కార్యకర్తను కోల్పోవడం బాధాకరమని హుజురాబాద్ ఎన్నికల సమయంలో సాయి తనను కలిశాడని చిన్న వయసులోనే పార్టీ లో మంచి కార్యకర్తగా పేరు తెచ్చుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమములో వెంట రాష్ట్ర నాయకులు లునావత్ నెహ్రూ నాయక్,మాజీ జడ్పీటీసీ సంగీత, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు దాసరి మురళీ, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు సారెడ్డి రాణిరెడ్డి, తదితరులు ఉన్నారు.

### ఓయూలో ఆధ్యాత్మిక వారసత్వం రాజకీయ ఉద్రిక్తత

# దలైలామా పునర్జన్మ యొక్క ప్రపంచ కొలతలు అనే అంశంపై సదస్సు




**సికింద్రాబాద్, సెప్టెంబర్ 23 (సాక్ష్యం)** ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని రాజనీతి శాస్త్ర విభాగం మరియు 108 పీస్ ఇన్నిట్యూట్ యూఎస్ఏ సహకారంతో, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ శాస్త్రాలు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వారసత్వం, రాజకీయ ఉద్రిక్తత: దలైలామా పునర్జన్మ యొక్క ప్రపంచ కొలతలు" అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సెంట్రల్ టిబెటన్ అడ్మినిస్ట్రేషన్ మాజీ సిక్యాంగ్ (అధ్యక్షుడు) డాక్టర్ లోబ్సాంగ్ సంగే ఉపన్యాసం ఇచ్చారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాసీమ్ ఈ సెషన్ కు అధ్యక్షత వహించారు. పొలిటికల్ సైన్స్ విభాగం బిఓఎస్ చైర్పర్సన్ ప్రొఫెసర్ వి. శ్రీలత స్పీకర్ను పరిచయం చేసి సెషన్ను మోడరేట్ చేశారు. సమకాలీన అంతర్జాతీయ సంబంధాలలో ఆధ్యాత్మికత మరియు భౌగోళిక రాజకీయాల సంక్లిష్ట ఖండనలను డాక్టర్ సంగే ప్రస్తావించారు. సాంప్రదాయ బౌద్ధ పునర్జన్మ భావన ప్రపంచ పరిణామాలతో, ముఖ్యంగా టిబెటన్ స్వయంప్రతిపత్తి మరియు విస్తృత అంతర్జాతీయ క్రమం సందర్భంలో ఎలా ముఖ్యమైన రాజకీయ సమస్యగా పరిణామం చెందిందో ఈ అంశం అన్వేషించింది. ఆధ్యాత్మికత, రాజకీయాలు మరియు దలైలామా పునర్జన్మ చుట్టూ ఉద్భవిస్తున్న భౌగోళిక రాజకీయ సవాళ్లు చర్చలను ఈ ఉపన్యాసం అన్వేషించింది.పొలిటికల్ సైన్స్ విభాగం ఫ్యాకల్టీ సభ్యులు, ఐసిఎస్ఎస్ఆర్ నేషనల్ ఫెలో ప్రొఫెసర్ పివి రావు, ప్రొఫెసర్ జెఎల్ఎన్ రావు, హెచ్. ఓ.డి ప్రొఫెసర్ ఎం. కృష్ణ కుమార్, టి ఎస్ హెచ్ ఐ చైర్మన్ ఓ.ఎస్ ఆర్. రాధాకృష్ణన్ మరియు వివిధ విభాగాలకు చెందిన ఇతర ఫ్యాకల్టీ సభ్యులు, పరిశోధనా మరియు పి.జి. విద్యార్థులు ఈ ఉపన్యాసంలో పాల్గొన్నారు.

# పిడమర్తి రవి అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం.. ఓయూ జేఏసీ



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 23 (సాక్ష్యం) ....**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మార్వాడి గో బ్యాక్ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవిని బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో నల్గొండ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఓయూ జెఏసి తీవ్రంగా ఖండిస్తుంది. మంగళవారం నల్గొండ పట్టణంలో మార్వాడి వ్యక్తి కొత్తగా ఎలక్ట్రికల్ షాప్ ప్రారంభిస్తుండగా ఈ ప్రాంతంలో ఉత్తర భారత దేశ వ్యాపారస్తులైన మార్వాడీలు కొత్త షాపు ప్రారంభించొద్దని అడ్డుకున్న పిడమర్తి రవిని నల్గొండ పట్టణ పోలీసులు హైదరాబాద్ వచ్చి అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఓయు జెఏసి తీవ్రంగా ఖండించింది. పిడమర్తి రవిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ నాలుమూలల నుంచి పిడమర్తి రవికి మద్దతుగా అధిక సంఖ్యలో నల్గొండ పట్టణాన్ని ముట్టడిస్తామని ఓయు జెఏసి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓయూ జెఏసి నాయకులు డాక్టర్ బొమ్మెర స్టాలిన్, దళిత బహుజన రాజ్యాధికార సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి రవి, ఓయూ జెఏసి నాయకులు భూపాలపల్లి నారాయణ,ఎండి రహీం, తెలంగాణ బహుజన విద్యార్థి వేదిక రాష్ట్ర అధ్యక్షులు అందే కృష్ణవికలాంగుల జేఏసీ అధ్యక్షులు పలస ఆంజనేయ గౌడ్, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదుగుల శివ, పాల్వాయి విజయ్, అడ్వకేట్ మహేష్,ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల మల్లేష్, వరలక్ష్మి చాగంటి శేఖర్, కిషన్ యాదవ్, బిఎస్ఎఫ్ ఓయూ నాయకులు కల్వకుర్తి శ్రీశైల%శీ% ఆరెకంటి శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండగ ఏర్పాట్ల పరిశీలన

- బతుకమ్మ సంబరాలకు 10 లక్షల నిధులు మంజూరు
- మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ వెల్లడి



**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 23 (సాక్ష్యం)** దుబ్బాక మున్సిపల్ లోని ధర్మాజీపేట ఏడవ వార్డులో చెరువు కట్ట వద్ద బతుకమ్మ పండగ ఏర్పాట్లను మంగళవారం మున్సిపల్ కమిషనర్ కె.రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు వద్ద ఉన్న పిచ్చి మొక్కలను బ్లేడు ట్రాక్టర్తో శుభ్రం చేయించడంతో పాటు మట్టిని పోయాలని సిబ్బందికి సూచించాడు. బతుకమ్మ పండుగ సందర్భంగా మున్సిపాలిటీ లో బతుకమ్మ పండగ ఏర్పాట్లకు రూ.10 లక్షలు కేటాయించినట్లు తెలిపారు.దుబ్బాక పట్టణంతోపాటు చెల్లాపూర్, దుంపలపల్లి, మల్లయ్యపల్లి, లచ్చపేట, చేరువాపూర్, ధర్మాజీపేట వార్డుల్లో బతుకమ్మ మెట్లను, పరిసరాలను శుభ్రం చేయించడంతోపాటు విద్యుత్ లైట్ల ఏర్పాటు, బతుకమ్మ మెట్లకు రంగులను వేయించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు లేకుండా పూర్తిస్థాయిలో బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లను చేస్తున్నట్టు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది బుస్స ప్రవీణ్, అనిల్ తదితరులు ఉన్నారు.

### ఆర్థికసహాయం
## అందజేసిన మాజీ ఉప సర్పంచ్



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 23 (సాక్ష్యం)** మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొండాపురం రాములు కుటుంబాన్ని మంగళవారం మాజీ ఉప సర్పంచ్ కనకయ్య 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయం గా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలు కుటుంబానికి అందేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట గ్రామస్తులు బాలా గౌడ్, నర్సింలు, రమేష్, బలరాం, విజయ్, దినేష్, కరుణాకర్, తోపాటు తదితరులున్నారు.

### ఈవీఎం
## గోడౌన్ వద్ద రక్షణ ఏర్పాట్ల పరిశీలన




**సిద్దిపేట, సెప్టెంబర్ 23 (సాక్ష్యం)** జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఈవీఎం గోడౌన్ వద్ద రక్షణ ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కలెక్టర్ కార్యాలయం పక్కన ఉన్న ఈవీఎం గోడౌన్లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గదులను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచి, రక్షణ చర్యలను పరిశీలించారు. అనంతరం మళ్లీ గోడౌన్ను సీజ్ చేశారు.గోడౌన్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించిన కలెక్టర్, గట్టి భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడు మాసాల సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోడౌన్ను సందర్శించామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ ప్రధాన ద్వారం, రూముల వద్ద రక్షణ చర్యలను పరిశీలించగా, భద్రతా ఏర్పాట్లు సవ్యంగా ఉన్నట్లు తేలిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, బిఎస్పీ నాయకులు బాలు, ఉమేష్, కలెక్టరేట్ ఎలక్షన్ విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో పెంకుటిల్లు

- ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్
- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్

**కొమురవెల్లి, సెప్టెంబర్ 23 (సాక్ష్యం)** మండలంలోని శిథిలావస్థలో ఉన్న



పెంకుటిళ్లలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారి ప్రాణాలను కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఐనాపూర్ గ్రామంలో పార్టీ కమిటీ పర్యటన అనంతరం మాట్లాడుతూ.రాత్రి వర్షం కారణంగా సున్నం బుచ్చవ్వ ఇంటి పెంకుటిల్లు కూలిపోగా, నిద్రిస్తున్న కుటుంబ సభ్యులు త్రుటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారని తెలిపారు. బాధిత కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని, అలాగే మండలంలోని 11 గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను అధికారులు పరిశీలించి అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ప్రజల ప్రాణ భద్రత కోసం ప్రమాదకర ఇళ్లను గుర్తించి తాత్కాలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోతే ప్రజా పోరాటాలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తేలు ఇస్తారీ, పుల్లంపల్లి సాయిలు, కానుగుల రాజు, పాశం చంద్రయ్య, పబ్బోజు నవీన్, దండు శంకర్, కర్రోళ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు దివ్యదర్శనమిచ్చిన శ్రీ విద్యాధరి

- సకల శుభకరి శ్రీ విద్యాధరి



**వర్గల్ సెప్టెంబర్ 23 (సాక్ష్యం)** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ గాయత్రి అవతారంలో అమ్మవారు భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. కాగా మొదటగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అమ్మవారికి విశేషాభిషేకం, గణపతి పూజ, సుప్రభాతం, గిరి ప్రదక్షణం, అలంకారం, పంచ హారతులు, చతుషష్టూ పచార పూజ, రాజోపచార పూజలు, చండీ హోమం తదితర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధాంతి చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ సకల వేద స్వరూపం శ్రీ గాయత్రి మాత కాగా, అమ్మను ధ్యానిస్తే సకల శుభాలు కలుగుతాయని స్పష్టం చేశారు. ముఖ్యంగా శ్రీ గాయత్రి దేవిని అనంత శక్తి స్వరూపంగా పూజిస్తుండగా, భక్తిశ్రద్ధలతో అర్చిస్తే సకల వెలుగులు ప్రసాదిస్తుందని వివరించారు.

### దసరా నవరాత్రుల ఉత్సవాలులో భాగంగా
## బాల త్రిపుర సుందరి అవతారంలో దుర్గామాత



**పెద్ద శంకరంపేట్ సెప్టెంబర్ 23 (సాక్ష్యం)**

పెద్ద శంకరం పేట మండలంలోని విరోజిపల్లి గ్రామంలో భక్తుల చేత ప్రత్యేక పూజలు అందుకున్న బాలా త్రిపుర సుందరి దేవి అవతారం లోని దుర్గా మాత... ప్రతీ ఏడు మాదిరిగా దసరా నవరాత్రుల ఉత్సవాలు విరోజిపల్లి గ్రామం లో భక్తుల అందరి సహకారము తో జై భవానీ యూత్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా అత్యంత భక్తి శ్రద్ధ ల తో నిర్వహిస్తున్నారు. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు అలంకరణ , కుంకుమార్చనలు భజనలు భక్తులను అలరించాయి. మహిళలు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సమాజం భక్తి భావం తోనే సోదర భావాలు సాధ్యమవుతాయని దేవి పూజ అర్చకులు రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గుడి చంద్ర శేఖర్ తెలిపారు.

## ఘనంగా పోషణ మాస సంబరాలు









**టేక్మాల్ సెప్టెంబర్ 23 (సాక్ష్యం) :** మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ మాసం సంబరాలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పోషక పదార్థాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్, సీడీపీఓ పద్మలత మాట్లాడుతూ.. పోషకాహారంపై చిన్నారులు, గర్భిణి స్త్రీలకు లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ మునగ ఆకులో విటమిన్లు, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి.ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తూ 340 రకాల ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలియజేశారు.అనంతరం సూపర్వైజర్ కలాలి కృష్ణవేణి మాట్లాడుతూ.. పోషణ మాసం నెల రోజుల పాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులు, బాలింతలు, గర్భిణీల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఆరోగ్యవంతంగా ఉండడం కోసం తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు తలారి దీపిక, తలారి లక్ష్మి, ఏఎన్ఎం లు జయప్రద ,సావిత్రి, అంగన్వాడి హెల్పర్లు గడ్డం అమల, కోటంగారి దుర్గారాణి, గడ్డం స్వప్న, గడ్డం శ్రీలత, నవనీత, ఎండీ అసిఫా, కంకర శిరీష, క్యాసారం సంతు గర్భిణీ స్త్రీలు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

### క్షత్తగాత్రుడికి పరామర్శించి 50000
## యాభై వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన తట్టు విశ్వనాథ్



**జహీరాబాద్, సెప్టెంబర్ 23 (సాక్ష్యం)** వారం కిందట కడమంచి కిషోర్ తండ్రి లక్ష్మయ్య వయస్సు 30 సంవత్సరాలు గ్రామము అనేగుంట మండలం జహీరాబాద్ బూచినెల్లి శివారులో హైవే రోడ్డు పై బైక్ స్కిడ్ కావడం వల్ల కింద పడి తలకు తీవ్ర గాయలై సంగారెడ్డి లోని ప్రైవేట్ ఆసుపత్రి (ధరణి) లో తలకు ఆపరేషన్ జరిగి చికిత్స పొందు తున్నారు.ఇట్టి విషయాన్ని కుటుంబ సభ్యులు జహీరాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణకి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని ఆదుకోవాలని కోరగా తక్షణమే తన తమ్ముడైన తట్టు విశ్వనాథ్ కు తెలుపగా మంగళవారం సంగారెడ్డి లోని ఆసుపత్రికి చేరుకొని కిషోర్ ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తట్టు విశ్వనాథ్ 50000/- వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కిషోర్ కుటుంబ సభ్యులు కడిమించి ప్రేమలమ్మ లక్ష్మయ్యలు తట్టు నారాయణ మరియు తట్టు విశ్వనాథ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగదీశ్, కోమారి కిష్టయ్య, కడిమించి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### కృషి విజ్ఞాన కేంద్రంలో నైతిక
## గొర్రెల పెంపకం పద్ధతులపై అవగాహన కార్యక్రమం



**కౌడిపల్లి సెప్టెంబర్ 23 (సాక్ష్యం)** కృషి విజ్ఞాన కేంద్రం తునికి,మెదక్ జిల్లా లోహానేషనల్ మీట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో "నైతిక గొర్రెల పెంపకం పద్ధతులు" పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంనికి ముఖ్యఅతిథిగా హాడా. జనార్ధన్ రావు నర్సాపూర్ %ణాణ%, హాజరై మాట్లాడుతూ మెదక్ జిల్లాలో గొర్రెల సంఖ్య సుమారు 5 లక్షలుగా, మేకల సంఖ్య 4.5 లక్షలుగా ఉందని వివరించారు. మేక/గొర్రెల పెంపకం ప్రారంభించే ముందు మార్కెట్ సౌకర్యాలను పరిశీలించాలని సూచించారు.గొర్రెలలో డెక్కన్, నెల్లూరు జాతులు,మేకలలో సిరోహి, జామునపరి జాతులు మెదక్ జిల్లాకు అనుకూలమని తెలిపారు.లాంబ్స్ (పిల్ల గొర్రెలు) 3 నెలలు దాటిన వయస్సులో కొనుగోలు చేయాలని సూచించారు. సంవత్సరానికి 4 సార్లు ప్రాజెక్టోల్ తో డీ%-%వార్మింగ్ చేయాలని చెప్పారు.జిల్లాలో పిపిఆర్ (పరుడు వ్యాధి), బ్లూ టంగ్ (నెలి నాలుక) వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని, కాళ్ల కుళ్ళు (ఫుట్ రాట్) నివారణ కోసం పొటాషియం పెర్మాంగనేట్ నీటితో కాళ్లు కడిగి, అవసరమైతే యాంటీబయాటిక్స్ వాడాలని వివరించారు. ఎటివైరస్ వ్యాక్సిన్ వెటర్నరీ వైద్యుల ద్వారా వేయించుకోవాలని. గొర్రె, మేకల పాక్స్ కు ఉచిత వ్యాక్సిన్లు లభిస్తున్నాయని వివరించారు.డా. యోగేష్ గడేకర్ మాట్లాడుతూ మాంసానికి డిమాండ్ సంవత్సరానికి 5 శాతం వృద్ధి చెందుతోందని, భారతదేశ సగటు వ్యక్తి మాంస వినియోగం 7 కిలోలు కాగా తెలంగాణలో అది 2.5 రెట్లు ఎక్కువగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో 77% మంది మాంసాహారులు ఉన్నారని, ఈ సంఖ్య ప్రతి సంవత్సరం 3% పెరుగుతోందని వివరించారు. గొర్రెలు "ఫైవ్ స్టార్ అనిమల్" అని పిలవబడతాయని, వీటి నుండి మాంసం, పాలు, బూడిద (వూల్), తొక్కలు, ఎరువులు అన్నీ ఉపయోగకరమని చెప్పారు. గొర్రె మలాన్ని వర్మీ కంపోస్ట్ రూపంలో వాడి రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. డా. బస్వా రెడ్డి గారు మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాల(%ఎజూశీ%) కార్యాకల్పాలను గొర్రెల పెంపకంతో సమన్వాయం చేయడం ద్వారా రైతుల సామాజిక ఆర్థిక స్థితిని మెరుగు పడవచ్చునని వివరించారు ప్రభుత్వం చేపడుతున్న పలు పథకాలు గురించి కూడా అవగాహన కల్పించారు కార్యక్రమంలో %ఎతీ% శ్రీకాంత్,నాల్కర్ ఉత్పత్తి సంఘాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

### కాశి పౌరదేవికి బయలుదేరిన బతుకమ్మ తండావాసులు

- 21 రోజుల మాల ధారణతో



**కౌడిపల్లి సెప్టెంబర్ 23 (సాక్ష్యం)** మండల పరిధిలోని బతుకమ్మ తాండ లో బంజారాల ఆరాధ్య దైవమైన సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జగదాంబ దేవి 21 రోజుల మాల ధరించిన మాలాదారులు మాల విరమించుకోవడానికి మంగళవారం మహారాష్ట్రలోని బంజారాల కాశి పౌరదేవి మాత ఆలయానికి బయలుదేరి వెళ్లారు. అంతకుముందు తండాలోని ఆలయం వద్ద గురుస్వాములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌరదేవి చేరుకొని ఈనెల 26 లలిత్ పంచమి శుక్రవారం రోజున మాలవిరమణ చేసుకుంటామని మాలాదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి పద్య నాయక్, డాక్య ,లాల్య , రమేష్ ,జగన్ , అనిల్ , శ్రీను, నరేష్, మహేష్, కిషన్ ,పత్లోత్ జగన్ ,దుర్గ్య, దశరథ్ ,ప్రవీణ్, మహేష్ కుమార్, మెగావత్ రమేష్ , ముడవత్, కుమార్ సిద్దు, అనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## టీబీ అవగాహన శిక్షణా సదస్సు



**కొండపాక, సెప్టెంబర్ 23 (సాక్ష్యం)** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దన్ రాజ్ , జిల్లా టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ప్రాజెక్ట్ ద్వారా మంగళవారం రోజున కొండపాక మండలంలోని తోగుట, కొండపాక, కుకునూరుపల్లి పిహెచ్.సి పరిధిలోని 16 సబ్ సెంటర్లకు చెందిన 25 మంది టిబి చాంపియన్స్ కు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ డిస్ట్రిక్ట్ లీడ్ బైటి రజనీకాంత్ , ఎస్.టి.ఎస్. రాజు, కొండపాక మెడికల్ ఆఫీసర్ శ్రీధర్ పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లాలో క్షయవ్యాధి కేసులు తగ్గించే దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అందిస్తున్న వైద్య సదుపాయాలను వివరించారు. టిబి చాంపియన్స్ అనగా, గతంలో టిబి వ్యాధికి గురై మందులు వాడి పూర్తిగా కోలుకున్న వారిని పిలుస్తారని తెలియజేశారు. వీరికి వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పరీక్షలు, చికిత్స విధానం గురించి పూర్తి అవగాహన కల్పించారు. శిక్షణ అనంతరం తమ తమ సబ్ సెంటర్ల పరిధిలో జరిగే గ్రామసభలు, మహిళా సంఘాల మీటింగ్లు, పాఠశాలలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రజలకు టీబి గురించి వివరిస్తూ, తమ అనుభవాలను పంచుకోవాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచి, టీబి ఇన్ఫెక్షన్ కేసులు తగ్గించడంలో, మరణాలు నిరోధించడంలో తమ వంతు సహకారం అందించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ నిర్వహించారు.

### శంభు లింగేశ్వర స్వామి
## భూమి కొరకు ఎమ్మార్వోకు వినతి

శంభు దేవుని పేరుపై 56 ఎకరాల భూమి సర్వేనెంబర్ 1044





**వర్గల్ సెప్టెంబర్ 23 (సాక్ష్యం)** వర్గల్ మండలం కేంద్రంలోని అతి పురాతనమైన మహాశైవక్షేత్రంగా పేరొందిన శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం పేరుమీద పూర్వకాలం నుండి 56 ఎకరాల భూమి ఉండగా అందులో నుండి కొంత భూమి శ్రీ విద్యా సరస్వతి దేవాలయానికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది అది పోగా మిగతా మిగతా భూమి దేవాలయానికి రిజిస్ట్రేషన్ చేసి న్యాయం చేయాలంటూ దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు శివదీక్ష సభ్యులు అర్చకులు కలిసి ఎమ్మార్వో కు వినతి ఇవ్వడం జరిగింది ఇట్టి విషయంలో సానుకూలంగా స్పందించి తగు న్యాయం జరిగేటట్లు చూస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో అర్చకుడు జంగం వీరభద్రయ్య శివదీక్ష స్వాములు మామిళ్ల రాజు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి నర్సింలు యాదగిరి గణేష్ భాస్కర్ కరుణాకర్ రాజు నాన్నపురం స్వామి టేకులపల్లి నరేందర్ రెడ్డి నవీన్ బాబు కుమార్ గొల్ల కుమార్ గొల్ల రాజు బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డుపై పడ్డ చెట్లను
## తొలగించిన పోలీసులు





**మిరుదొడ్డి, సెప్టెంబర్ 23 (సాక్ష్యం)** గత రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి భారీ చెట్లు నేలకొరికాయి. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ఆరేపల్లి శివారులో చెట్టు రోడ్డుకు అడ్డంగా పడడంతో వాహనదారులు తెల్లవారుజామున మూడు గంటల 30 నిమిషాల ప్రాంతంలో మిరుదొడ్డి పోలీసులకు సమాచారం అందించారు. రోడ్డుకు చెట్టు అడ్డంగా పడితే తమ పని కాదనుకోకుండా వాహనదారుల శ్రేయస్కారాన్ని దృష్టిలో పెట్టుకొని, వెంటనే అక్కడికి ఎస్ఐ సమత తో పాటు కానిస్టేబుల్ బాలకృష్ణ, రాజు, శ్రీకాంత్ రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. ఇక పోలీసులు పడుతున్న కష్టాన్ని చూసిన అటుగా వెళ్లే వాహనదారులు సైతం పోలీసులకు సాయం అందించారు. ఒక గంట పాటు శ్రమించి రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించారు. ఎవరికి ప్రమాదం జరగద్దని పోలీసులు చేసిన పనికి ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. మానవత్వంతో తెల్లవారుజామున పోలీసులు చేస్తున్న పనిని చూసిన వాహనదారులు శభాష్ పోలీస్ అంటూ అభినందనలు తెలిపారు.



# నేడు బంగ్లాదేశ్‌తో తలపడనున్న భారత్

## తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం

ఆసియా కప్ 2025లో భాగంగా భారత్ పాకిస్థాన్ జట్టును సూపర్-4 మ్యాచ్‌లో చిత్తుగా ఓడించింది. ఇప్పుడు ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకోవడానికి నేడు బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఈ కీలక మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ బలహీనమైన జట్టు కావడం, గత మ్యాచ్‌లో బౌలర్లు, బ్యాటర్లు కొంత ఇబ్బంది పడటంతో ఈ మార్పులు అనివార్యం కానున్నాయి. బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో అంత పెద్దగా భారీ మార్పులు ఉ ఒడకపోవచ్చు. అయితే కొన్ని వ్యూహాత్మక మార్పులు భారత్‌కు మేలు చేయవచ్చు. గత మ్యాచ్‌లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తన స్థాయికి తగ్గ ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ లో 4 ఓవర్లలో 45 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఈ టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన 3 మ్యాచ్‌లలో 11 ఓవర్లలో 92 పరుగులు ఇచ్చి కేవలం 3 వికెట్లు మాత్రమే తీశాడు. కాబట్టి బుమ్రా స్థానంలో టీమిండియా నంబర్ వన్ టీ20 బౌలర్ అయిన్ అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం లభించవచ్చు. అలాగే వికెట్ కీపర్, బ్యాటర్ సంజు శాంసన్ బ్యాటింగ్‌లో ఇబ్బందులు పడుతున్నాడు. పాకిస్తాన్‌పై 17 బంతుల్లో కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో సంజు శాంసన్ స్థానంలో జితేష్ శర్మకు అవకాశం ఇవ్వొచ్చు.

**బంగ్లాదేశ్‌పై భారత్ తుది జట్టు (అంచనా)**

అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, సంజు శాంసన్ / జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా / అర్ష్‌దీప్ సింగ్.

# ఘనంగా బాలన్ డి'ఓర్ అవార్డుల వేడుక

## చరిత్ర సృష్టించిన ఔస్మాన్ డెంబెలె, ఐటానా బోన్మాటీ

2025 ఏడాదికిగానూ ఫుట్‌బాల్‌కు సంబంధించిన బాలన్ డి'ఓర్ అవార్డుల వేడుక ఘనంగా జరిగింది. సెప్టెంబర్ 23న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని థియేటర్ ద్యూ షాటెలెట్ వేదికగా బాలన్ డీఓర్ 69వ ఎడిషన్ అవార్డులు ప్రదానం చేశారు. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫుట్‌బాల్ అవార్డుల్లో బాలన్ డీఓర్ ఒకటి. ఔస్మాన్ డెంబెలె, ఐటానా బోన్మాటీలు చరిత్ర సృష్టించారు.ఔస్మాన్ డెంబెలె 2024-25 సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనతో పారిస్ సెయింట్- జెర్మెన్ (%ూూ+%) జట్టుకు సేవలు అందించాడు. మొత్తం 35 గోల్స్ సాధించడంతో పాటు 14 అసిస్ట్స్ సైతం అందించాడు. లిగ్ 1, ఫ్రెంచ్ కప్ ముఖ్యంగా యూఈఫ్ఏ ఛాంపియన్స్ లీగ్ టైటిల్ విజేతగా నిలపడంలో కీలకంగా వ్యవహరించాడు. ఈ విజయంతో ఔస్మాన్ డెంబెలె అవార్డు గెలిచిన 6వ ఫ్రెంచ్ ఫుటుబాల్ ఆటగాడిగా నిలిచాడు. ఐటానా బోన్మాటీ వరుసగా 3వసారి వీమెన్ బాలన్ డి'ఓర్ 2025 అవార్డు గెలిచింది. 2018లో ఈ అవార్డు ప్రారంభించినప్పటి నుండి 3వ సారి అవార్డు దక్కించుకుని ఈ ఘనత సాధించిన మొదటి ప్లేయర్ అయింది. అలాగే, పారిస్ సెయింట్-జెర్మెన్, ఆర్సెనల్ జట్లు పురుషులు, మహిళల ఫుట్‌బాల్‌లో అత్యుత్తమ క్లబ్ జట్లుగా నిలిచాయి. లూయిస్ ఎన్‌రికే, సరినా విగ్‌మన్ పురుషుల, మహిళల జోహన్ క్రూఫ్ ట్రోఫీ సాధించారు. ఔస్మాన్ డెంబెలె, ఐటానా బోన్మాటీ సహబాలన్ డి'ఓర్ 2025 అవార్డు వేడుకలో విజేతలుగా నిలిచారు. లమినే ఎమల్ అనే 18 సంవత్సరాల టీనేజ్ సంచలనం ఫుట్‌బాల్ లో అత్యుత్తమంగా ఎదుగుతున్న ప్లేయర్‌గా కాపా ట్రోఫీని రెండవసారి గెలుచుకున్నాడు. బార్సిలోనా మహిళల కోపా ట్రోఫీని కైవసం చేసుకుంది. విక్కీ లోపెజ్ ఈ అవార్డును గెలిచిన మొదటి మహిళగా నిలిచింది.ఇటలీ, మాంచెస్టర్ సిటీ గోల్‌కీపర్ జియాన్‌లూజీ డొనారుమ్మా %ూూ+%కి మొదటి %ఖజుఖీూ% ఛాంపియన్స్ లీగ్ టైటిల్ రావడంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతడిని యాచిన్ ట్రోఫీ వరించింది. %జుఖ=ూ% మహిళల %ఖజుఖీూ% టైటిల్ గెలిపించడంలో కీలకంగా వ్యవహరించిన ఇంగ్లాండ్ కు చెందిన హన్నా హాంప్టన్ మహిళల యాచిన్ ట్రోఫీని గెలుచుకుంది. %ఖుఖు% ఫౌండేషన్ సోక్రటెస్ అవార్డు నెగ్గింది. ఇది ఫుట్‌బాలర్ కు మానవతావాద సేవలకు గుర్తింపుగా ఇచ్చే అవార్డు. ఈ ఫౌండేషన్ %ూూ+% మేనేజర్ లూయిస్ ఎన్‌రికేకి చెందినదని తెలిసిందే. తన కుమార్తె క్యాన్సర్ బారిన పడి చనిపోవడంతో అందుకు గుర్తుగా పేదలు, చిన్నారులకు సేవలు చేసే వారిని సత్కరిస్తున్నారు.

# పాకిస్తాన్‌కు చావో రేవో..

## శ్రీలంక పై గెలవకుంటే ఆసియా కప్ నుంచి నిష్క్రమణ

ఆసియా కప్ 2025లో పాకిస్తాన్ జట్టు ఇప్పుడు శ్రీలంకతో తమ భవితవ్యాన్ని తేల్చుకోవాల్సిన పరిస్థితిలో ఉంది. సూపర్-4



దశలో ఈ రెండు జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు టోర్నమెంట్‌లో నిలబడుతుంది, ఓడిన జట్టు దాదాపుగా ఇంటిదారి పడుతుంది. కానీ, పాకిస్తాన్‌కు ఇది అంత సులువు కాదు, ఎందుకంటే శ్రీలంకపై వారి రికార్డు చాలా పేలవంగా ఉంది.గత ఆరు సంవత్సరాలలో శ్రీలంకతో ఆడిన 5 టీ20 మ్యాచ్‌లలోనూ పాకిస్తాన్ ఓడిపోయింది. ఈ ఓటముల పరంపరను ఇప్పుడు బ్రేక్ చేయాల్సిన ఒత్తిడి పాకిస్తాన్‌పై ఉ ంది. గత రికార్డు చూస్తే, శ్రీలంక తమ ఆధిపత్యాన్ని కొనసాగించే అవకాశం ఉంది.ఆసియా కప్‌లో ఇప్పటివరకు ఇరు జట్లు 18 సార్లు తలపడ్డాయి. ఇందులో శ్రీలంక ఏకంగా 13 సార్లు గెలిచి, పాకిస్తాన్ కేవలం 5 సార్లు మాత్రమే గెలిచింది. ఈ గణాంకాలు శ్రీలంకకు ఎంత అనుకూలంగా ఉన్నాయో స్పష్టం చేస్తున్నాయి. గత ఎడిషన్‌లో కూడా ఫైనల్‌లో పాకిస్తాన్‌ను ఓడించి శ్రీలంక ఛాంపియన్‌గా నిలిచింది. పాకిస్తాన్ తమ హోమ్ గ్రౌండ్‌గా భావించే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో శ్రీలంకపై వారికి మంచి రికార్డు ఉంది. ఇక్కడ ఆడిన 7 మ్యాచ్‌లలో 4 పాకిస్తాన్ గెలిచింది, 3 శ్రీలంక గెలిచింది. కానీ, శ్రీలంక గెలిచిన మూడు మ్యాచ్‌లలో రెండు ఇటీవలే గెలిచాయి. అంటే, వారి గెలుపు జోరు కొనసాగిస్తున్నట్లే. పాకిస్తాన్ జట్టు ప్రస్తుతం ఆఫ్‌ఫీల్డ్, ఆన్‌ఫీల్డ్ సమస్యలతో సతమతమవుతోంది. సీనియర్ ఆటగాళ్లు బాబర్ ఆజమ్, మహ్మద్ రిజ్వాన్ లేకపోవడం వల్ల బ్యాటింగ్ లైనప్ బలహీనంగా కనిపిస్తోంది. అలాగే, కెప్టెన్ సల్మాన్ ఆఘాపై తీవ్ర ఒత్తిడి ఉ ంది. ఇటీవలే భారత్ చేతిలో ఓటమి తరువాత నెట్ రన్ రేట్ కూడా దారుణంగా పడిపోయింది. పవర్ హిట్టింగ్, స్పిన్నర్లను ఎదుర్కొనే కెపాసిటీ, చివరి ఓవర్లలో మెరుగ్గా ఆడటం వంటి విషయాల్లో పాకిస్తాన్ వెనుకబడి ఉందని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ సమస్యలన్నీ జట్టు ప్రదర్శనపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. మరోవైపు శ్రీలంక తమ చివరి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ చేతిలో ఓడినా, పాకిస్తాన్‌పై గెలుపు కోసం ఉ త్సాహంగా ఎదురుచూస్తోంది. కీలక మ్యాచ్‌లో ఏ జట్టు తమ ఆధిపత్యాన్ని నిలుపుకుంటుందో చూడాలి.

# జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి వచ్చేనా?

ప్రస్తుత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భాగంగా భారత క్రికెట్ జట్టు వెస్టిండీస్‌తో తన స్వదేశీ సిరీస్‌ను ప్రారంభించనుంది. రెండు మ్యాచ్‌ల సిరీస్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో ప్రారంభమవుతుంది. ప్రస్తుత ఇది టీమిండియా రెండవ టెస్ట్ సిరీస్ అవుతుంది. సెప్టెంబర్ 24న ఈ సిరీస్‌కు టీమిండియాను ఎంపిక చేస్తారు. దీనికి ముందు, ఆటగాళ్ల ప్లేస్‌మెంట్‌ల గురించి ప్రశ్నలు లేవనెత్తుతూ కొన్ని ఊహాగానాలు వెలువడ్డాయి. వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ ఇండియా-వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌లో పాల్గొనలేడు. ఇంగ్లాండ్ పర్యటనలో తన కాలి గాయం నుంచి అతను ఇంకా కోలుకోలేదు. దీంతో అతను సిరీస్ మధ్యలోనే నిష్క్రమించాల్సి వచ్చింది. పంత్ గైర్హాజరీలో, ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలను చేపట్టనున్నాడు. నారాయణ్ జగదీశన్ రిజర్వ్



కీపర్‌గా వ్యవహరించే అవకాశం ఉంది.భారత టెస్ట్ జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి రావడం ఖాయం. అతను భారత పిచ్‌లపై సమర్థవంతంగా పనిచేస్తాడు. అతను బ్యాటింగ్‌తో కూడా ఉ పయోగకరంగా ఉంటాడు. ఇది అతని సహకారాన్ని పెంచుతుంది. అతనితో పాటు, టీమిండియా స్పిన్ విభాగంలో రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ కూడా ఉంటారు.మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌లలో, మిగతా అన్ని స్థానాలు ఫిక్స్ అయ్యాయి. కానీ ఒక స్థానానికి కరుణ్ నాయర్, దేవదత్ పడిక్కల్ మధ్య పోటీ ఉంది. దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత నాయర్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేశారు. కానీ, అక్కడ తనదైన ముద్ర వేయలేకపోయాడు. గాయం కారణంగా పడిక్కల్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేయలేదు. అతను ఇప్పుడు ఫిట్‌గా ఉన్నాడు. ఇటీవల ఇండియా ఏ తరపున అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. ఇతర బ్యాట్స్‌మెన్‌లలో, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ ఎంపిక కావడం ఖాయం.ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ ఎంపికయ్యే అవకాశం ఉంది. వీరిలో బుమ్రా రెండవ టెస్ట్ మాత్రమే ఆడతాడని భావిస్తున్నారు. అతను ప్రస్తుతం ఆసియా కప్‌లో ఆడుతున్నాడు. దీని ఫైనల్ సెప్టెంబర్ 28న జరగనుంది. మొదటి టెస్ట్ అక్టోబర్ 2న జరుగుతుంది. రెండింటి మధ్య నాలుగు రోజులు మాత్రమే ఉంటుంది. పనిభారం నిర్వహణను పరిగణనలోకి తీసుకుంటే, బుమ్రాకు మొదటి టెస్ట్ నుంచి విశ్రాంతి ఇవ్వవచ్చు.

# అభిషేక్- గిల్ పై యోగరాజ్ సింగ్ ప్రశంసల వర్షం

ఆసియా కప్ 2025లో భాగంగా భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో పాకిస్తాన్‌ను చిత్తుగా ఓడించారు. ఈ మ్యాచ్ అనంతరం మాజీ క్రికెటర్ యోగరాజ్ సింగ్ వారిద్దరి ప్రదర్శనపై ప్రశంసల వర్షం కురిపించారు.



అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం ఉన్న ఫామ్‌ను చూస్తుంటే వారికి 250 పరుగుల లక్ష్యం ఇచ్చినా దాన్ని ఛేదించగలరని యోగరాజ్ సింగ్ అభిప్రాయపడ్డారు. అయితే దీని కోసం వారు కనీసం 15 ఓవర్ల వరకు క్రీజులో నిలబడాలని ఆయన సూచించారు. "అభిషేక్ 12-15 ఓవర్ల వరకు ఆడాలని నేను కోరుకుంటున్నాను. జట్టు చాలా వరకు వీరిద్దరిపైనే ఆధారపడుతోంది." అని యోగరాజ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్తాన్‌పై జరిగిన మ్యాచ్‌లో ఈ ఇద్దరూ కలిసి 105 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అందులో అభిషేక్ శర్మ 74 పరుగులు, శుభ్‌మన్ గిల్ 47 పరుగులు చేశారు.అదే సమయంలో శుభ్‌మన్ గిల్ తన తప్పుల నుంచి నేర్చుకోవాలని యోగరాజ్ సింగ్ సలహా ఇచ్చారు. "శుభ్‌మన్ గిల్ ఒకే రకమైన బంతికి రెండుసార్లు బౌల్డ్ అయ్యాడు. అతడు ఈ విషయంలో మెరుగుపడాలి. మీరు ఎంత గొప్ప ఆటగాడు అయినా సరే, ఆట కంటే గొప్పవారు కాదు. ఆటగాళ్లు ఎప్పుడూ విద్యార్థిలా ఉండాలి" అని ఆయన సూచించారు.యువరాజ్ సింగ్ తండ్రి అయిన యోగరాజ్, అభిషేక్ శర్మ గురించి ఒక గొప్ప జోస్యం చెప్పారు. "అభిషేక్ శర్మ 20 ఓవర్ల పాటు క్రీజులో నిలబడితే, అతడు కచ్చితంగా 200 పరుగులు సాధించగలడు" అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే కపిల్ దేవ్ లాంటి దిగ్గజాలు యువ ఆటగాళ్లను తయారు చేయాలని యోగరాజ్ సింగ్ సూచించారు. "కపిల్ దేవ్ నా చిన్ననాటి స్నేహితుడు. అతడు గొప్ప క్రికెటర్. అతడికి క్రికెట్ గురించి చాలా తెలుసు. అతడి లాంటి దిగ్గజాలు కనీసం ఒకరిద్దరు ఆటగాళ్లను తయారు చేయాలి" అని యోగరాజ్ సింగ్ అన్నారు.



# అనసవరంగా కవ్వించారు..

## బ్రహ్మోస్ లాంటి షాట్లతో వాళ్లు రిప్లై ఇచ్చారు
## పాక్ ప్లేయర్లపై మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా

టీమిండియా చేతుల్లో వరుసగా ఓడిపోతున్న పాకిస్థాన్ పై ఆదేశ మాజీ ప్లేయర్ డానిష్ కనేరియా అసహనం వ్యక్తం చేశాడు. తమ చేష్టలతో అనవసరంగా టీమిండియా ఆటగాళ్లను రెచ్చగొట్టారని దుయ్యబట్టాడు. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఆసియాకప్ సూపర్-4 లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 171 పరుగులు చేసింది. ఓపెనర్ షాహిబ్జాదా ఫర్హాన్ (58) స్టన్నింగ్ ఫిఫ్టీతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో శివమ్ దూబేకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ను 18.5 ఓవర్లలో 4 వికెట్లకు 174 పరుగులు చేసి .. మరో 7 బంతులు మిగిలి ఉండగానే, భారత్ ఈజీ విక్టరీ సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ధనాధన్ ఫిఫ్టీ (39 బంతుల్లో 74, 6 ఫోర్లు, 5 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచి, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. బౌలర్లలో హారీస్ రౌఫ్ కు రెండు వికెట్లు దక్కాయి. తాజా విజయంతో సూపర్-4 పట్టికలో అగ్రస్థానాన్ని భారత్ సాధించింది. మ్యాచ్ తర్వాత కనేరియా మీడియాతో మాట్లాడుతూ.. పాక్ ప్లేయర్లపై ఫైరయ్యాడు..పాక్ బ్యాటింగ్ సమయంలో ఓపెనర్ షాహిబ్జాదా ఫర్హాన్ ఫిఫ్టీ పూర్తయ్యాక ఏకే-47 సిగ్నల్ తో భారత ఆటగాళ్లను కవ్వించాడని కనేరియా గుర్తు చేశాడు. ఆ తర్వాత ఇండియా బ్యాటింగ్ సమయంలో ఓపెనర్లు అభిషేక్, శుభమాన్ గిల్ బ్రహ్మోస్ మిస్సైళ్ల లాంటి షాట్లతో విరుచుకుపడ్డారని పేర్కొన్నాడు. భారత విధ్వంసక బ్యాటింగ్ కు పాక్ వద్ద సమాధానం లేకుండా పోయిందని, ఆటగాళ్లంతా చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయారని తెలిపాడు. ఇండియా బ్యాటింగ్ ముందు ఎంత పెద్ద లక్ష్యమైనా ఇట్టే కరిగిపోతుందని, బ్యాటింగ్ పవర్ సత్తా బాగుందని ప్రశంసించాడు. ఏదేమైనా టీమ్ మేనేజ్మెంట్ పక్కా ప్రణాళికతో మైదానంలో బరిలోకి దిగాల్సి ఉందని పాక్ కు సూచించాడు. ఓటములను కప్పిపుచ్చుకునేందుకు పాక్ సాకులు వెతుకుతోందని కనేరియా విమర్శించాడు. తొలి మ్యాచ్ లో హ్యాండ్ షేక్ వివాదం, తర్వాత మ్యాచ్ రిఫరీ అండీ పైక్రాఫ్ట్ పై ఐసీసీకి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఇక తాజా మ్యాచ్ లో ఫఖార్ జమాన్ క్యాచ్ ఔట్ పై రాద్ధాంతం చేస్తోందని, వికెట్ కీపర్ సంజూ శాంసన్ పట్టిన క్యాచ్ క్లీన్ గా ఉందని ప్రశంసించాడు. ఓటమిపై దృష్టి మళ్లించేందుకే పాక్ ఇలా చేస్తోందని విమర్శించాడు. ఏదేమైనా ఈ మ్యాచ్ లో పాక్ ఆటగాళ్లు క్లూ లెస్ గా కనిపించారని, భారత బ్యాటింగ్ ముందు తేలిపోయారని పేర్కొన్నాడు. ఇక సూపర్ -4కి నాలుగు జట్లు అర్హత సాధించాగా.. తమ తొలి మ్యాచ్ ల్లో పాక్ పై ఇండియా, శ్రీలంకపై బంగ్లాదేశ్ గెలుపొందాయి. బుధవారం లంకతో పాక్, బంగ్లాతో ఇండియా తలపడనున్నాయి. లంక-బంగ్లా మ్యాచ్ లో ఓడిన జట్టు దాదాపుగా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. ఇండియా-బంగ్లా మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్ బెర్త్ దాదాపుగా ఖరారు చేసుకుంటుంది. 2023 లో టోర్నీ గెలిచిన భారత్, డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగుతోంది.

సాక్ష్యం

CINEMA

హైదరాబాద్
బుధవారం 24 సెప్టెంబర్ 2025



# పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజీ' ట్రైలర్ విడుదల

## ఇంతకు ముందెన్నడూ చూడని అవతారంలో తెరపై అగ్ని తుఫాను సృష్టిస్తున్న పవన్ కళ్యాణ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల నిరీక్షణకు తెరపడింది. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఓజీ' ట్రైలర్ విడుదలైంది. విడుదలైన తక్షణమే ఈ ట్రైలర్, సామాజిక మాధ్యమాల్లో అగ్ని తుఫాను సృష్టిస్తోంది. సినిమా యొక్క స్థాయిని, శక్తివంతమైన కథని, గొప్ప విజువల్స్‌ను ప్రదర్శిస్తూ.. ట్రైలర్ అద్భుతంగా ఉంది. 2025లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారతీయ చిత్రంగా 'ఓజీ' ఎందుకు ప్రశంసించబడుతుందో ట్రైలర్ పునరుద్ఘాటిస్తుంది. 'ఓజీ' గర్జనకు మూలం పవన్ కళ్యాణ్. ఆయన ఓజాస్ గంభీరగా ఇంతకు ముందెన్నడూ చూడని అవతారంలో తిరిగి వచ్చి.. మరెవరికి సాధ్యంకాని వింటేజ్ స్టైల్, ఆరాతో కట్టిపడేస్తున్నారు. పవన్ కళ్యాణ్‌ను ఇంతటి శక్తివంతమైన పాత్రలో చూసి చాలా కాలం అయిందని, ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ వేరే స్థాయిలో ఉందని అభిమానులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. దర్శకుడు సుజీత్ ఈ ట్రైలర్‌ను భారీ యాక్షన్, గ్రిప్పింగ్ డ్రామా మరియు స్టైలిష్ ప్రెజెంటేషన్‌తో ఓ విందు భోజనంలా మలిచారు.

ట్రైలర్ అభిమానుల ఉత్సాహాన్ని మరో స్థాయికి తీసుకొని వెళ్తుంది.



'ఓజీ' ట్రైలర్ పవన్ కళ్యాణ్ పాత్ర వెనకున్న రహస్యాన్ని హైలైట్ చేయడమే కాకుండా, పవన్ కళ్యాణ్–ఇమ్రాన్ హష్మీ పాత్రల మధ్య జరిగే ఘోరమైన ముఖాముఖి పోరాటం పట్ల కూడా ఆసక్తి కలిగేలా చేసింది. వెండితెరపై ఈ ఉత్కంఠభరితమైన ఘర్షణను ఎప్పుడెప్పుడు చూస్తామా అనే ఉత్సుకతను కలిగిస్తూ ట్రైలర్ ను గొప్పగా రూపొందించారు.

ఛాయాగ్రాహకులు రవి కె చంద్రన్, మనోజ్ పరమహంస కట్టిపడేసే విజువల్స్, నవీన్ నూలి పదునైన ఎడిటింగ్, తమన్ ఎస్ రోమాలు నిక్కబొడిచే నేపథ్య సంగీతంతో.. 'ఓజీ' ట్రైలర్ మాటల్లో వర్ణించలేని ఓ అద్భుతంలా ఉంది. ఇప్పటికే 'ఓజీ' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. కొద్దిరోజులుగా ఎక్కడ చూసినా 'ఓజీ' పేరు మారుమోగిపోతోంది. ఇక ఇప్పుడు ట్రైలర్ రాకతో అంచనాలు రెట్టింపు అయ్యాయి. సామాజిక మాధ్యమాలన్నీ 'ఓజీ' ట్రైలర్ వేడుకలతో నిండిపోయాయి. అభిమానులు, ప్రేక్షకులతో పాటు సినీ ప్రముఖులు కూడా ట్రైలర్ పై ప్రశంసలు వర్షం కురిపిస్తున్నారు. ట్రేడ్ వర్గాలు అయితే, ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర సరికొత్త చరిత్ర సృష్టిస్తుందని అంచనా వేస్తున్నాయి. దర్శకుడు సుజీత్ ఈ చిత్రాన్ని ఒక సినిమాటిక్ తుఫానుగా మలిచారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గర్జించనున్న 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ ముఖ్య పాత్రలలో కనిపించనున్నారు. ఈ సంవత్సరపు గొప్ప సినీ వేడుకగా 'ఓజీ' చిత్రం సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. తనని 'ఓజీ' అని ఎందుకు పిలుస్తారో.. తాజాగా విడుదలైన ట్రైలర్ తో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరోసారి నిరూపించారు. త్వరలోనే బాక్సాఫీస్ వద్ద 'ఓజీ' రూపంలో పవర్ స్టార్ తుఫాను చూడబోతున్నాం.

# 'మిత్ర మండలి' లాంటి మంచి హాస్య చిత్రాలను అందరూ ఆదరించాలి

## 'జంబర్ గింబర్ లాలా' గీతావిష్కరణ వేడుకలో లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం

టీజర్ కు, 'కత్తందుకో జానకి', 'స్వేచ్ఛా స్టాండు' పాటలకు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత.. 'మిత్ర మండలి' చిత్ర బృందం, మూడవ గీతం 'జంబర్ గింబర్ లాలా'ను హైదరాబాద్ లోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగిన లాంచ్ ఈవెంట్ లో ఆవిష్కరించింది. మీమ్ గాడ్, లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం గారు చిత్ర బృందంతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ వేడుకలో విద్యార్థుల ఉత్సాహం, బ్రహ్మానందం గారి పట్ల ప్రతి ఒక్కరికీ ఉన్న ప్రేమకు నిదర్శనంగా నిలిచింది. లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం మాట్లాడుతూ.. "మిత్ర మండలి వేడుకకు హాజరు కావడం సంతోషంగా ఉంది. కాలేజ్ లో లెచ్చరర్ గా పనిచేస్తున్న సమయంలో ఇంతమంది విద్యార్థులను చూశాను. మళ్ళీ ఇప్పుడు ఇంతమంది విద్యార్థులను చుస్తూండటం చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమాలో అందరూ కుర్రోళ్ళే. అందుకే వీళ్లందరితో కలిసి నటించాలనే ఉద్దేశంతో ఈ సినిమా అంగీకరించాను. నాకు అత్యంత ఆప్తుడు బన్నీ వాసు.. బ్రహ్మానందం గారు ఈ సినిమాలో ఎలాగైనా ఉండాలని, నన్ను తీసుకొచ్చాడు. అందరూ హాయిగా నవ్వుకునే సినిమా తీయాలనే గొప్ప ఆలోచన చేసిన నిర్మాతలు కళ్యాణ్, భాను, విజయేందర్ గార్లకు నా అభినందనలు. కమెడియన్స్ జీవితాల గురించి చప్పట్లు కొట్టేవారికి అనవసరం. తమ జీవితం ఎలా ఉన్నా, అందరినీ నవ్వించాలనే సిద్ధాంతంతో బతుకుతున్నారు కమెడియన్స్. అందుకే కమెడియన్స్ ని ఆశీర్వదించండి, కామెడీని బ్రతికించండి. కామెడీ బతికితే అందరూ ఆనందంగా ఉంటారు. ఆనందంగా ఉంటే మంచి పనులు చేస్తాం. మంచి పనులు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. మంచి ఫలితాలు వస్తే మోక్షం కలుగుతుంది. ఇలాంటి మంచి చిత్రాలను అందరూ ఆదరించండి. ఇన్ని సంవత్సరాలుగా మీ అందరి అభిమానాన్ని పొందటం నా అదృష్టం. అక్టోబర్ 16న మిత్ర మండలి విడుదలవుతుంది. ఇది కడుపుబ్బా నవ్వించే హాస్య చిత్రం. ఈ సినిమా ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుందని నమ్ముతున్నాను." అన్నారు. కథానాయకుడు ప్రియదర్శి మాట్లాడుతూ.. "మీరు మాపై చూపిస్తున్న ప్రేమ మాటల్లో



చెప్పలేనంత ఆనందాన్ని ఇస్తుంది. ఏకలవ్య శిష్యుడిగా బ్రహ్మానందం గారి సినిమాలు చూసి పెరిగాను. పద్మభూషణ్ అవార్డుకు అర్హులైన బ్రహ్మానందం గారితో వేదికను పంచుకోవడం.. కల నిజమైనట్లుగా ఉంది. ఈ సినిమా చూసి థియేటర్లలో అందరూ బాగా నవ్వుతారని హామీ ఇస్తున్నాను." అన్నారు. నాయిక నిహారిక ఎన్.ఎం మాట్లాడుతూ.. "నేను కూడా ఇంజినీరింగ్ చేసి, ఇక్కడికి వచ్చాను. నాకు బ్రహ్మానందం స్ఫూర్తి. నేను సోషల్ మీడియాలో కామెడీ కంటెంట్ క్రియేట్ చేయడానికి ప్రేరణ బ్రహ్మానందం గారే. నా మొదటి సినిమాలోనే ఆయనతో కలిసి నటించడం అదృష్టంగా భావిస్తున్నాను." అన్నారు. నటుడు రాగ్ మయూర్ మాట్లాడుతూ.. "నేను కూడా బ్రహ్మానందం గారి అభిమానిని. ఆయనంటే నాకు పిచ్చి. బ్రహ్మానందం గారితో వరుసగా మూడు సినిమాలు చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. నా ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు." అన్నారు. నటుడు విష్ణు ఓఐ మాట్లాడుతూ.. "నా ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతలు బన్నీ వాస్ గారు, కళ్యాణ్ గారు, భాను ప్రతాప గారు, విజయేందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు. బ్రహ్మానందం గారితో కలిసి 'కీడా కోలా' సినిమాలో నటించాను. ఇప్పుడు ఆయనతో వేదికను పంచుకోవడం గర్వంగా ఉంది." అన్నారు. నటుడు ప్రసాద్ బెహారా మాట్లాడుతూ.. "మిత్ర మండలి సినిమా మీ అందరిలా ఎనర్జిటిక్‌గా ఉంటుంది. అక్టోబర్ 16న వెండితెరపై ఈ సినిమా చూసి ఎంజాయ్ చేయండి" అన్నారు. చిత్ర సమర్పకులు బన్నీ వాసు మాట్లాడుతూ.. "మిత్ర మండలి సినిమా ప్రేక్షకుల ముఖంపై నవ్వులు పూయించడానికే తీస్తున్నాం. బ్రహ్మానందం గారితో మొదటిసారి స్టేజ్ షేర్ చేసుకోవడం జీవితంలో మర్చిపోలేని క్షణం. బ్రహ్మానందం మన అందరి జీవితంలో భాగమైపోయారు. ఆయనే ఒక భాషలా మారిపోయారు. మన ప్రతి భావాన్ని ఆయన మీమ్స్, ఎక్స్‌ప్రెషన్స్ ద్వారానే పంచుకుంటాం. ఈరోజు మమ్మల్ని ఆశీర్వదించడానికి వచ్చిన బ్రహ్మానందం గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. రాబోయే 25 రోజులు సోషల్ మీడియాలో మిత్ర మండలి మాత్రమే కనిపిస్తుంది." అన్నారు. చిత్ర నిర్మాత విజయేందర్ రెడ్డి తీగల మాట్లాడుతూ.. "ఇక్కడే 'హాయ్ నాన్న' సినిమాలోని 'ఒడియమ్మా' పాటను విడుదల చేశాం. అది హిట్ అయ్యింది. ఇప్పుడు 'జంబర్ గింబర్ లాలా' కూడా హిట్ అవుతుంది." అన్నారు. చిత్ర దర్శకుడు విజయేందర్ ఎస్ మాట్లాడుతూ.. "నా మొదటి సినిమాలో బ్రహ్మానందం గారు ఉండటం గౌరవంగా భావిస్తున్నాను. మా నాన్నగారు బ్రహ్మానందం గారికి పెద్ద అభిమాని. నేను కూడా చిన్నప్పటి నుండి ఆయన సినిమాలు చూస్తూ పెరిగాను. బ్రహ్మానందం గారిని ఈ సినిమాలోకి తీసుకొచ్చినందుకు మా నిర్మాతలకు కృతజ్ఞతలు" అన్నారు. సంగీత దర్శకుడు ఆర్ఆర్ ధ్రువన్ తన హిట్ పాటలతో పాటు, ఓజీ చిత్ర గీతాన్ని పాడి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "మిత్ర మండలి నా కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ అయ్యే సినిమా. మా నిర్మాతలకు కృతజ్ఞతలు. బ్రహ్మానందం గారి ప్రసిద్ధ 'జంబర్ గింబర్ లాలా' డైలాగ్ పై పాట చేయాలన్న మా దర్శకుడి ఆలోచనకు ఆశ్చర్యపోయాను. ఈ పాట ద్వారా బ్రహ్మానందం గారి పట్ల నా అభిమానాన్ని పూర్తిగా చూపించాను." అన్నారు. బన్నీ వాస్ కి స్థాపించిన నిర్మాణ సంస్థ బీవీ వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణంలో వస్తున్న 'మిత్ర మండలి' చిత్రంలో ప్రియదర్శి, నిహారిక ఎన్.ఎం., విష్ణు ఓఐ, రాగ్ మయూర్, ప్రసాద్ బెహారా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, వీటీవీ గణేష్ తదితరులు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ చిత్రానికి సహ నిర్మాతగా సోమరాజు పెన్మెత్స, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా రాజీవ్ కుమార్ రామ వ్యవహరిస్తున్నారు. హాస్య భరిత చిత్రంగా రూపొందుతోన్న 'మిత్ర మండలి' అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని అందించనుంది.

# తెలుగు టెలివిజన్ డిజిటల్ అండ్ ఓటిటి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ నూతన కార్యవర్గ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక

2025– 2027వ సంవత్సరానికి ''తెలుగు టెలివిజన్ డిజిటల్ అండ్ ఓటిటి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్'' నూతన కార్యవర్గం సారధులు ఎన్నికయ్యారు. ప్రెసిడెంట్‌గా ఏ.ప్రసాదరావు (సోనోపిక్స్ ప్రసాద్) వైస్ ప్రెసిడెంట్‌గా పి.ప్రభాకర్, యన్.అశోక్‌లు ఎన్నికవ్వగా జనరల్ సెక్రటరీగా యం.వినోద్‌బాల జాయింట్ సెక్రటరీలుగా నటుడు–నిర్మాత కె.వి శ్రీరామ్, గుత్తా వెంకటేశ్వరరావు, ట్రెజరర్‌గా డి.వై చౌదరి ఎన్నికయ్యారు. గత 14 ఏళ్లుగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా తమ సభ్యులకు ఉపయోగపడే విధంగా వాలంటీర్గా పనులు చేసి అందరితో శహభాష్ అనిపించుకునే ఏకైక యూనియన్ మాది అని ప్రెసిడెంట్ ప్రసాద్‌రావు అన్నారు. ఎటువంటి ఎన్నికల హడావిడి లేకుండా, రాగద్వేషాలు లేకుండా ఏకగ్రీవంగా తమ సభ్యులను ఎన్నుకుంటున్న ఏకైక యూనియన్ మా టిటిడిఓపిసి సంస్థ అన్నారు జనరల్ సెక్రటరీ వినోద్‌బాల. ఈ కౌన్సిల్‌లో దాదాపు 200 మంది నిర్మాతలు ఉన్నారు. అందరూ యాక్టివ్‌గా ఉంటూ వందలమందికి ఉపాధి కల్పించటంలో అనేక యూనియన్ల కంటే సౌతిండియాలోనే అతి పెద్ద సంస్థ మాది అన్నారు నటుడు–నిర్మాత ఈటీవీ ప్రభాకర్.



మా యూనియన్‌కి సొంత భవనంతో మరి కొన్ని స్థిరాస్తులు ఉండటంతో మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎంతో ప్రోత్సహిస్తున్నారు మా యూనియన్ సభ్యులు అన్నారు ట్రెజరర్ డి.వి చౌదరి. మా యూనియన్ సభ్యులకి ఎటువంటి ఆపద వచ్చిన మేమందరం కలిసి కట్టుగా మాట్లాడుకుని డెసిషన్ తీసుకుంటామని అందుకే మాలో మాకు పెద్దగా వివాదాలు ఉండవని అన్నారు నటుడు– నిర్మాత కె.వి శ్రీరామ్. వీరితో పాటు హానరబుల్ ఎడ్వైజర్‌గా కె.రమేష్ బాబుని నియమించటం జరిగింది. నూతన కార్యవర్గంలో ఆర్గనైజింగ్ సెక్రటరీస్‌గా కెవి.కిరణ్ కుమార్, స్వాతి కె బాలినేని, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా యాటా. సత్యనారాయణ, వి.వెంకటేశ్వరరావు, జి.తాండవకృష్ణ, అనిల్ కడియాల, పి.ప్రేమ్‌సాగర్, పద్మిని నాదెళ్ల, కో–ఆపరేటడ్ మెంబర్స్‌గా హెచ్.శ్రీనివాస్, ఎస్.సర్వేశ్వర్ రెడ్డి, కొల్లి ప్రవీణ్ చంద్ర, కె.భరత్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. మన టీవి సినిమా ఇండస్ట్రీలో ఎటువంటి విపత్తులు సంభవించిన మేమందరం కలిసి పనిచేస్తామని 2011లో ఇండస్ట్రీకి పెద్దదిక్కుగా ఉంటూ ఎంతోమందికి మేలు చేసిన దాసరి నారాయణరావు గారి సమక్షంలో ఏర్పడిన యూనియన్ మాది. ఆయన గుర్తుగా మరిన్ని మంచి కార్యక్రమాలతో మా కార్యవర్గం ముందుకు సాగేవిధంగా ఉంటుందని మేమందరం మాట ఇస్తున్నాం అని మీడియా సమావేశంలో మాట్లాడారు ''తెలుగు టెలివిజన్ డిజిటల్ అండ్ ఓటిటి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్'' సభ్యులు. తెలిపారు.

# రిచర్డ్ రిషి నటించిన 'ద్రౌపది 2' చిత్రీకరణ పూర్తి

జి.ఎం. ఫిల్మ్ కార్పొరేషన్‌తో కలిసి నేతాజీ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద చోళ చక్రవర్తి నిర్మిస్తున్న చిత్రం 'ద్రౌపది 2'. తమిళ–తెలుగు ద్విభాషా చిత్రంగా రాబోతోన్న ఈ ప్రాజెక్ట్‌కి మోహన్.జి దర్శకత్వం వహించారు. ఈ మూవీలో రిచర్డ్ రిషి ముఖ్య పాత్రను పోషిస్తున్నారు. ఈ హిస్టారికల్ యాక్షన్ డ్రామాకు సంబంధించిన షూటింగ్ నేటి(సెప్టెంబర్ 23)తో ముగిసింది. ఈ మేరకు దర్శక, నిర్మాతలు సినిమా గురించి కొన్ని విశేషాల్ని పంచుకున్నారు. దర్శకుడు మోహన్.జి మాట్లాడుతూ .. 'దర్శకుడు ఎంత జాగ్రత్తగా ప్లాన్ చేసినా, చివరికి నిర్మాత సపోర్ట్, మద్దతుతోనే షూటింగ్‌ను పూర్తి



చేయగలం. చిత్రీకరణమైన సమయంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా కూడా నిర్మాత చోళ చక్రవర్తి ఇచ్చిన సపోర్ట్‌తోనే చిత్రీకరణను పూర్తి చేయగలిగాను. ఆయనకు ఇది తొలి ప్రాజెక్ట్ అయినప్పటికీ, సినిమా పట్ల ఆయనకున్న ప్యాషన్, ఇష్టం, అనుభవం, కళ, విజన్ వల్లే ఇంత గ్రాండ్‌గా చిత్రీకరించగలిగాం. సృజనాత్మక స్వేచ్ఛను ఇవ్వడంతో ఈ మూవీని అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కించానని అనుకుంటున్నాను' అని అన్నారు. నిర్మాత చోళ చక్రవర్తి మాట్లాడుతూ .. "దర్శకుడు మోహన్. జి గారితో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. ఆయన సినిమాను తెరకెక్కించిన తీరు నన్ను బాగా ఆకట్టుకుంది. షూటింగ్ అనుకున్న దానికంటే ముందే పూర్తయింది. నిర్మాతగా నాకు ఉండే ఎన్నో అనుమానాల్ని ఆయన నివృత్తి చేసిన విధానం నాకు నచ్చింది. ఈ ప్రయాణంలో నాకు సపోర్ట్‌గా నిలిచిన మోహన్ గారికి ధన్యవాదాలు. ఆయన ఇచ్చిన సపోర్ట్ వల్లే ఈ తరహాలో మరిన్ని చిత్రాలను నిర్మించాలనే నా సంకల్పాన్ని బలోపేతం చేసింది' అని అన్నారు. ఈ చిత్రంలో రక్షణ ఇందుసుదన్ కథానాయికగా నటించారు. నట్టి నటరాజ్, వై.జి. మహేంద్రన్, నాడోడిగల్ బరణి, శరవణ సుబ్బయ్య, వేల్ రామమూర్తి, సిరాజ్ జానీ, దినేష్ లాంబా, గణేష్ గౌరంగ్, దివి, దేవయాని శర్మ, అరుణోదయన్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ చిత్రానికి మాటల్ని పద్మ చంద్రశేఖర్, మోహన్ జి రాశారు. గిబ్రాన్ వైబోధ సంగీతాన్ని సమకూర్చారు. ఈ మూవీకి సినిమాటోగ్రఫీ: ఫిలిప్ ఆర్. సుందర్, కొరియోగ్రఫీ: థానికా టోనీ, స్టంట్ కోఆర్డినేషన్: యాక్షన్ సంతోష్, ఎడిటింగ్: దేవరాజ్, ఆర్ట్ డైరెక్షన్: కమల్నాథన్. 'ద్రౌపది 2' చిత్రంలో.. ప్రేక్షకులను 14వ శతాబ్దంలోకి తీసుకువెళ్లి, ఆనాటి దక్షిణ భారతదేశ వైభవాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపించబోతోన్నారు. అద్భుతమైన కథ, విజువల్స్, తారాగణంతో కూడిన చిత్రాన్ని ఆడియన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నారు. ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతున్నాయి. డిసెంబర్‌లో నెలలో మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్లు ప్లాన్ చేస్తున్నారు.

# శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్స్‌తో కలిసి ఉత్తరాంధ్రలో OGని విడుదల చేస్తున్న రాజేష్ కల్లెపల్లి

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సుజిత్ తెరకెక్కించిన యాక్షన్ డ్రామా OG ('ఓజీ'). DVV ఎంటర్టైన్మెంట్ నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. సెప్టెంబర్ 24న రాత్రి 10 గంటలకు స్పెషల్ పెయిడ్ ప్రీమియర్లు కూడా పడుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే స్పెషల్ ప్రీమియర్లు, డే వన్‌కు సంబంధించిన టికెట్లు అన్నీ కూడా అమ్ముడుపోయాయి. ఈ లెక్కన ఓజీ మొదటి రోజు రికార్డుల్ని క్రియేట్ చేయడం ఫిక్స్ అని అర్థం అవుతోంది.

పవన్ కళ్యాణ్‌కు వీర అభిమాని అయిన రాజేష్ కల్లెపల్లి ఉత్తరాంధ్ర ప్రాంతంలో 'ఓజీ'ని రిలీజ్ చేసేందుకు దిల్ రాజు డిస్ట్రిబ్యూషన్ సంస్థ SVF (శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్స్)తో చేతులు కలిపారు. దీంతో మంచి రిలీజ్ వస్తుందని పవన్ కళ్యాణ్ అభిమానులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.



# నయనతార లాంచ్ చేసిన స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, శ్రీనిధి శెట్టి, ఎస్ థమన్, నీరజా కోన, టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలుసు కదా పెప్పీ రొమాంటిక్ నంబర్ సొగసు చూడతరమా

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెలుసు కదా ఫస్ట్ సింగిల్ మల్లికా గంధ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇది సిద్ధూ, రాశీ ఖన్నా అలరించిన క్లాసిక్ లవ్ నంబర్. ఈ రోజు సిద్ధు, శ్రీనిధి శెట్టి నటించిన సెకండ్ సింగిల్ సొగసు చూడతరమా సాంగ్ ను హీరోయిన్ నయనతార లాంచ్ చేశారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ చిత్రంతో డైరెక్టర్ గా



పరిచయం అవుతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై TG విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్‌లు నిర్మించిన ఈ చిత్రానికి S థమన్ సంగీతం అందించారు. సాయంత్రం ముగిసే సమయానికి సిద్ధూ బయలుదేరడానికి సిద్ధమవుతుండగా, శ్రీనిధి తన వాచ్ సమయాన్ని రీసెట్ చేస్తుంది, ఆమె ఇంకా వీడ్కోలు చెప్పడానికి సిద్ధంగా లేదని చూపించే సైన్ ఇది. ఈ ట్రాక్‌తో థమన్ మరో అద్భుతమైన కంపోజిషన్ అందించాడు. బాస్‌లైన్, డ్రమ్‌బీట్, ట్రంపెట్ పాటకు రెట్రో వైబ్‌ను ఇచ్చింది. కార్తీక్ వోకల్స్ పాటకు డెప్త్, ఎమోషన్ ని యాడ్ చేసింది. కృష్ణ కాంత్ రాసిన లిరిక్స్ అమ్మాయి పట్ల సిద్ధు ఎమోషన్స్ ని అందంగా ప్రజెంట్ చేస్తోంది. విజువల్స్ సాంగ్ కు మరింత బ్యూటీ యాడ్ చేశాయి. సిద్ధు, శ్రీనిధి మధ్య మెరిసే కెమిస్ట్రీ అదిరిపోయింది. సిద్ధు స్టైలిష్ డ్యాన్స్ మూవ్స్ ఆకట్టుకున్నాయి. వైరల్ ట్యూన్, అద్భుతమైన విజువల్స్‌తో, ఈ పాట నేరుగా మ్యూజిక్ చార్ట్‌లలో టాప్ లోకి వెళ్ళింది. ఇటీవల విడుదలైన టీజర్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. పాటల చార్ట్ బస్టర్ హిట్స్ కావడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి. ఈ చిత్రానికి జ్ఞాన శేఖర్ వి.ఎస్. సినిమాటోగ్రఫీ అందించగా, నవీన్ నూలి ఎడిటర్. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. అక్టోబర్ 17న దీపావళి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756